క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
27-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 248

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

త్వరలో 25 వేల సర్కారీ కొలువులు..

సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

- ఇప్పటివరకు కాంగ్రెస్ పాలనలో 75వేల కొలువులు ఇచ్చామని ప్రకటన
- అచ్చంపేట సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించిన ముఖ్యమంత్రి
- చేసిన పాపాలకు ముఖం చూపించలేక కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శ
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పులపాలు చేశారని ఆరోపణ

25.35 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని వెల్లడి



తెలంగాణలో నిరుద్యోగ యువతకు శుభవార్త చెబుతూ త్వరలోనే మరో 25వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో గురువారం నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అచ్చంపేట బిడ్డగా ఈ ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం 75వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, రాబోయే రోజుల్లో మరో

2లో



భారతీయ టెక్కీలకు ఐబీఎం ఝలక్..

- వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్ బంద్..
- ఉద్యోగం లేదా దేశం విడిచి వెళ్లండి అంటూ డెడ్‌లైన్!
- ఐబీఎం కన్సల్టింగ్ విభాగంలో వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌కు ముగింపు
- ప్రభావిత ఉద్యోగులు దేశం విడిచి వెళ్లాలి లేదా కంపెనీని వీడాలంటూ ఆదేశాలు
- నిర్ణయం తీసుకోవడానికి మూడు వారాల గడువు.. ఈ ఏడాది చివరి నాటికి అమలు
- భారత్‌కు బదిలీ అయితే జీతాల్లో
- భారీ కోత పడుతుందనే ఆందోళన
- ట్రంప్ ప్రభుత్వ కఠిన వలస విధానాల

ప్రభావమే కారణమని విశ్లేషణ



నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

- కేంద్రం సడెన్ డెసిషన్.. కీలక బిల్లులపై ఉత్కంఠ!
- నవంబరు 30న లోక్‌సభ, డిసెంబరు 2న రాజ్యసభ పునఃప్రారంభం
- అత్యవసర ప్రభుత్వ వ్యవహారాల కోసం డిసెంబరు 3 వరకు భేటీలు
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మంత్రి కిరణ్ రిజిజు
- వర్షాకాల సమావేశాల కొనసాగింపుగానే స్వల్పకాలిక భేటీలు
- నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లపై జోరుగా ఊహాగానాలు
- లోక్‌సభ స్థానాల సంఖ్య 850కి పెంచే ప్రతిపాదన వచ్చే అవకాశం

పార్లమెంటు ఉభయ సభలు నవంబరు 30 నుంచి అత్యవసర శాసన కార్యకలాపాల నిమిత్తం కొన్ని రోజుల పాటు సమావేశం కానున్నాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌ను, రాజ్యసభ ఛైర్మన్‌ను కేంద్ర ప్రభుత్వం కోరినట్లు పార్లమెంటరీ

మిగతా 2,లో

దేశంలోకి మళ్లీ 'గోల్డ్ స్పాట్'!

- 26 ఏళ్ల తరువాత ఇండియా మార్కెట్లోకి
- 80వ దశకంలో ఊపేసిన కూల్ డ్రింక్
- ఇప్పుడు మళ్లీ ప్రారంభిస్తున్న కోకో కోలా

క్రైమ్ మిర్రర్, జనరల్ డెస్క్

దేశీయ కూల్ డ్రింక్ బ్రాండ్లలో గోల్డ్ స్పాట్ ది ప్రత్యేక స్థానం. ఒకప్పుడు కూల్ డ్రింక్ అంటే విదేశీ బ్రాండ్లే గుర్తుకు వచ్చేవి. కానీ భారతీయుల జీవితాల్లో భాగమైన కొన్ని దేశాలు కూడా ఉండేవి. అటువంటి వాటిలో గోల్డ్ స్పాట్ ది ప్రత్యేక స్థానం. ఆరెంజ్ రంగు బాటిల్ పై ఆకర్షణీయమైన లోగో, తాగగానే గుర్తుండిపోయే రుచి.. ఇవన్నీ గోల్డ్ స్పాట్ ను ఒక పానీయంగానే కాకుండా.. ఒక తరం జ్ఞాపకంగా కూడా మార్చాయి.

మిగతా 3,లో





వైసిపి వ్యూహకర్తగా కపిల్ సాహు!

- తమిళనాడులో టీవీకే గెలుపులో కీలక పాత్ర
- వచ్చే ఎన్నికల్లో లక్ష్యంగా చేసుకొని జగన్ కీలక నిర్ణయం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వరుస పరాజయాలతో ఇబ్బంది పడుతోంది.

3లో



శ్రీవారికి 121 కిలోల స్వర్ణాభరణాల విరాళం..

తిరుమల చరిత్రలో అపూర్వ ఘట్టం..

- చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడి భారీ కానుక
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా టీటీడీకి అందజేత
- శిరస్సు నుంచి పాదాల వరకు 46 రకాల ఆభరణాల రూపంలో విరాళం
- రేపు అభిషేకం అనంతరం స్వామివారికి అలంకరణ

2లో

మూడేళ్ల క్రితం అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ నాటకమాడారు

- రాహుల్ గాంధీపై 'ఎక్స్' వేదికగా కేటీఆర్ విమర్శలు
- అశోక్‌నగర్ వేదికగా జరిగిన సమావేశాన్ని ప్రచార ఆర్భాటంగా అభివర్ణించిన వైనం
- కాంగ్రెస్ ప్రకటించిన 2 లక్షల ఉద్యోగాల హామీ ఒక మిథ్యగా మిగిలిపోయిందని ఆరోపణ



తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. "రాహుల్ గాంధీ గారూ... మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో మీరు ఒక నాటకానికి తెరలేపారు. నాటకీయ లైటింగ్ మధ్య ఇరానీ చాయ్ తాగుతూ, ఫొటోలకు పోజులిస్తూ, ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించారు. మూడేళ్ల తర్వాత అసలు నిజం బయటపడింది. రెండు లక్షల ఉద్యోగాలు

2లో

హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్..

వచ్చేస్తోంది యాపిల్ స్టోర్!

- హైదరాబాద్ కూకట్‌పల్లిలో ప్రారంభం కానున్న యాపిల్ స్టోర్
- డిసెంబర్ 10న కొత్త స్టోర్‌ను ప్రారంభించనున్నట్టు ప్రకటన
- ముత్యాల నగరం స్ఫూర్తితో ప్రత్యేకమైన లోగో డిజైన్
- దేశంలో ఏడోదిగా నిలవనున్న హైదరాబాద్ స్టోర్
- అందుబాటులో ఉండనున్న యాపిల్ ఉత్పత్తులు, వర్క్‌షాప్‌లు

2లో

40 ఏళ్ల తర్వాత జగన్ సొంతూరులో

ఎగిరిన పచ్చజెండా

పంచాయతీ ఎన్నికలు..

- జగన్ సొంతూరు బలపనూరులో టీడీపీ జెండా రెపరెపలు
- బలపనూరు పంచాయతీ ఏకగ్రీవం.. బరిలోకి దిగని వైసీపీ
- సింహాద్రిపురం మండలంలో కూటమి హవా.. 18 పంచాయతీలు కైవసం



2లో

నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి..

- రూ.5కే భోజనం.. 10 లక్షల కొలువులు: సమాజ్‌వాదీ పార్టీ మేనిఫెస్టో
- నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.5,000 నిరుద్యోగ భృతి హామీ
- రూ.5కే పేదలకు భోజనం అందించే 'సమాజ్‌వాదీ క్యాంటీన్ల' ఏర్పాటు
- తొలి క్యాబినెట్ భేటీలోనే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఆమోదం
- ఇంటర్ పాసైన విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, 26 వేల బడుల పునఃప్రారంభం





శ్రీవారికి 121 కిలోల స్వర్ణాభరణాల విరాళం..





(మొదటి పేజీ తరువాయి)

తిరుమల శ్రీవారి ఆలయ చరిత్రలో ఓ అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. కలియుగ దైవానికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించి తన భక్తిని చాటుకున్నారు. కొంతకాలంగా గోప్యంగా ఉన్న ఈ భారీ విరాళం దాత వివరాలు నేడు వెలుగులోకి వచ్చాయి. చెన్నైకి చెందిన 'వర ఫ్యూచర్ ఎల్ఎల్పీ' సంస్థ ఛైర్మన్ వర్ధమాన్ జైన్ ఈ చారిత్రాత్మక కానుకను స్వామివారికి అందించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు సైతం హాజరయ్యారు. ఈరోజు ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న వర్ధమాన్ జైన్, అనంతరం 121 కిలోల స్వర్ణాభరణాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా టీటీడీ ఈవోకు అందజేశారు. ఈ ఆభరణాలను స్వామివారికి శిరస్సు నుంచి పాదాల వరకు అలంకరించేలా ప్రత్యేకంగా తయారు చేయించడం విశేషం. కిరీటం, శంఖుచక్రాలు, కటి వరద హస్తాలు, వడ్డాణం, పాదుకలు సహా మొత్తం 46 రకాల ఆభరణాలను ఇందులో ఉన్నాయి. టీటీడీ అధికారులు, అర్చకులు, బొక్కసం అధికారుల సూచనల మేరకు వీటిని ఓ ప్రముఖ జ్యువెలరీ సంస్థతో తయారు చేయించారు. తన కంపెనీలో 60% వాటాను విక్రయించగా వచ్చిన రూ.6 వేల కోట్లలో కొంత భాగాన్ని స్వామివారికి సమర్పించాలని ఆయన నిర్ణయించుకున్నట్లు గతంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ మాట ప్రకారం నేడు ఈ భారీ విరాళాన్ని అందజేశారు. ఈ ఆభరణాలను ప్రదర్శించేందుకు ఆలయంలోని రంగనాయకుల మండపంలో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. వర్ధమాన్ జైన్ శ్రీవారికి విరాళాలు సమర్పించడం ఇదే తొలిసారి కాదు. గతంలో 2025 జనవరి 19న రూ.6 కోట్లు, ఈ ఏడాది మే 16న ఓ ఎలక్ట్రిక్ బస్సును కూడా ఆయన విరాళంగా అందించారని టీటీడీ అధికారులు తెలిపారు. రేపు స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఈ నూతన స్వర్ణాభరణాలను అలంకరించనున్నారు. ఒకే భక్తుడు ఇంత భారీ మొత్తంలో బంగారం కానుకగా ఇవ్వడం తిరుమల చరిత్రలో ఇదే ప్రథమం అని అధికారులు పేర్కొంటున్నారు.

నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి..

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ భారీ వరాల జల్లు కురిపించారు. 'జన్-మన్ ఘోషణ్ పత్ర', 'సత్తాయిస్ కా సంకల్ప్: పీడీఏ కా ప్రాణ్‌పత్ర' పేరిట గురువారం లక్నోలో ఆకర్షణీయమైన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.5,000 భృతి, రూ. 5కే కడుపునిండా భోజనం అందించే 'సమాజ్‌వాదీ క్యాంటీన్లు', తొలి క్యాబినెట్ భేటీలోనే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ వంటి బంపర్ హామీలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.ఉద్యోగం దక్కేంతవరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని, పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం మోపుతూ 3 నుంచి 6 నెలల్లోనే పారదర్శకంగా రిక్రూట్‌మెంట్లు పూర్తి చేస్తామని అఖిలేష్ హామీ ఇచ్చారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తూ గతంలో మూతపడిన 26 వేల ప్రైమరీ పాఠశాలలను పునఃప్రారంభిస్తామన్నారు. 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని స్పష్టం చేశారు. పేద, పీడీఏ (వెనుకబడిన, దళిత, మైనార్టీ) వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యలో సమాన అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తామన్నారు.రైతుల సంక్షేమానికి సంబంధించి వ్యవసాయ రుణాల మాఫీ, 23 రకాల పంటలతో పాటు పాలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. చెరకు బకాయిల చెల్లింపు కోసం రూ.15,000 కోట్ల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి 24 గంటల్లోనే రైతులకు నగదు జమ చేస్తామన్నారు. పీడీఏ వర్గాల సాధికారత కోసం రూ.50 కోట్ల వరకు విలువైన ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఏకంగా 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని వెల్లడించారు. కులగణన నిర్వహణ, వృద్ధ మహిళలకు, చేతివృత్తుల కళాకారులకు ఏటా రూ.40,000 పింఛను, పేదలకు ఉచిత వైద్యం, క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. భూకబ్జాలపై కఠిన చర్యల కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ.. ఇది రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రోడ్‌మ్యాప్ అని అఖిలేష్ పేర్కొన్నారు.

మూడేళ్ల క్రితం అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ నాటకమాడారు

ఒక మిథ్య. యువ వికాసం ఒక మిరాజ్. మీ జాబ్ క్యాలెండర్ తెలంగాణ యువత నమ్మకాన్ని అపహాస్యం చేసేలా ఉంది. ఉద్యోగాలు కల్పించడం అంటే ఫొటోషూట్ కాదు. చాయ్ తాగుతూ చేసే పబ్లిసిటీ స్టంట్ అంతకంటే కాదు. ఉద్యోగాలు కల్పించాలంటే దార్శనికత ఉండాలి. కనీసం ఒక్క ఉద్యోగం కల్పించాలన్నా అచంచలమైన నిబద్ధత ఉండాలి" అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల హామీని అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఈ ప్రాంత యువత, ఇప్పుడు తమకు రావాల్సిన ఉద్యోగాల హక్కుల కోసం కూడా అదే రీతిలో పోరాడుతుందని అన్నారు.

40 ఏళ్ల తర్వాత జగన్ సొంతూరులో ఎగిరిన పచ్చజెండా

కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని బలపనూరు పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఘన విజయం సాధించారు. వైసీపీ అధినేత జగన్ సొంత గ్రామమైన బలపనూరు (సింహాద్రిపురం మండలం) సర్పంచిగా టీడీపీ మద్దతుదారుడు కొత్తరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత ఈ పంచాయతీలో టీడీపీ మద్దతుతో సర్పంచి పీఠాన్ని దక్కించుకోవడం విశేషం. బలపనూరు గ్రామంలో మొత్తం 2,269 మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఇక్కడ సర్పంచి ఎన్నికలు ఎప్పుడూ హోరాహోరీగా సాగేవి. అయితే ఈసారి వైసీపీ తరపున ఎవరూ నామినేషన్ దాఖలు చేసేందుకు ముందుకు రాలేదు. కూటమి తరపున అనిల్‌కుమార్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లోనూ బలపనూరు పరిధిలోని స్థానాన్ని అనిల్‌కుమార్‌రెడ్డి కుటుంబానికే చెందిన కొత్తరెడ్డి రవిచంద్రారెడ్డి ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. దీంతో అటు ఎంపీటీసీ, ఇటు సర్పంచి పదవులు రెండూ ఒకే కుటుంబానికి దక్కినట్లయింది.బలపనూరుతో పాటు సింహాద్రిపురం మండలం మొత్తం కూటమి హవా కనిపించింది. మండలంలోని మొత్తం 20 పంచాయతీల్లో 18 స్థానాలను కూటమి మద్దతుదారులే ఏకగ్రీవంగా కైవసం చేసుకున్నారు. ప్రతిపక్ష నేత జగన్ సొంత గ్రామంలోనే నాలుగు దశాబ్దాల తర్వాత టీడీపీ మద్దతుదారుడు సర్పంచిగా ఎన్నిక కావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా?

డీలిమిటేషన్‌పై ఎంపీ అర్వింద్ కీలక ప్రకటన

నియోజకవర్గాల పునర్విభజన కోసం త్వరలోనే ముసాయిదా బిల్లు వస్తుందని వెల్లడి

కాంగ్రెస్ 'కోటి ఓట్లు--90 సీట్లు' నినాదంపై అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు

కృష్ణా, గోదావరి జలాల తరలింపునకు బీఆర్ఎస్ కారణమని ఆరోపణ

నిజామాబాద్: కృష్ణా, గోదావరి నదుల నీటి విషయంలో తెలంగాణకు జరిగిన నష్టానికి బీఆర్ఎస్ పాలకులే బాధ్యత వహించాలని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించుకెళ్లే పరిస్థితులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. రాష్ట్ర రాజకీయాలు, సాగునీటి అంశాలపై స్పందించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు చేశారు.ఇదే సమయంలో తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని అర్వింద్ ప్రస్తావించారు. డీలిమిటేషన్ ప్రక్రియ తప్పకుండా అమలులోకి వస్తుందని, ఇందుకు సంబంధించిన ముసాయిదా బిల్లు త్వరలోనే వెలువడుతుందని వెల్లడించారు. ఈ ప్రక్రియకు సంబంధించి రాష్ట్రంలో చర్చకు అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.వచ్చే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకుంటుందన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమాపై ఎంపీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రచారంలో వినిపిస్తున్న 'కోటి ఓట్లు--90 సీట్లు' నినాదం ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని అన్నారు. ఆ పార్టీ నేతలకు త్వరలోనే వాస్తవ పరిస్థితులు అర్థమవుతాయని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో సాగునీటి హక్కుల అంశంపై బీఆర్ఎస్ వైఖరిని కూడా అర్వింద్ తప్పుబట్టారు. కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి తరలించుకుపోవడానికి ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలే కారణమని ఆరోపించారు. రాష్ట్ర రాజకీయాల్లో డీలిమిటేషన్, సాగునీటి ప్రాజెక్టులు, ఎన్నికల అంశాలు కీలకంగా మారుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.

నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎక్స్ వేదికగా వెల్లడించారు.లోక్‌సభ నవంబరు 30న (సోమవారం), రాజ్యసభ డిసెంబరు 2న (బుధవారం) ప్రారంభమై.. ప్రభుత్వ వ్యవహారాల అత్యవసర పరిస్థితిని బట్టి డిసెంబరు 3న ముగిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో నిరవధికంగా వాయిదా పడిన వర్షాకాల సమావేశాలు లాంఛనంగా ముగియలేదు. దీంతో ఆ సమావేశాల పొడిగింపుగానే ఈ స్వల్పకాలిక భేటీలు జరగనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త సెషన్‌కు 14 రోజుల ముందస్తు నోటీసు అవసరం కాగా.. కొనసాగుతున్న సెషన్ పొడిగింపునకు రెండు రోజుల నోటీసు సరిపోతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రత్యేకంగా శీతాకాల సమావేశాలు నిర్వహిస్తారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. కేవలం నాలుగైదు రోజుల వ్యవధిలోనే ఈ సమావేశాలు ముగియనుండటంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే పునర్విభజన (డీలిమిటేషన్), పార్లమెంట్-శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాలు ఈ సమావేశాల ఎజెండాలో ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ రాజ్యాంగ సవరణలకు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కానుంది. సమావేశాల సన్నాహాలు పూర్తి చేసి అందుబాటులో ఉండాలని మంత్రులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం గమనార్హం.

త్వరలో 25 వేల సర్కారీ కొలువులు..



25వేల కొలువులను భర్తీ చేస్తామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ సీఎం కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో చేసిన తప్పులకు ప్రజలకు ముఖం చూపించలేకే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పులపాలు చేసి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి దిగజార్చారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాసిరకంగా ఉండటంతో ఏ మహిళా కట్టుకోలేదని, కేవలం చేల చుట్టూ కంచెగా కట్టుకోవడానికే పనికొచ్చాయని ఎద్దేవా చేశారు. సూరత్ నుంచి కేజీల లెక్కన నాసిరకం చీరలు తెచ్చి కమిషన్లు దండుకున్నారని దుయ్యబట్టారు. తమ పాలనలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామని సీఎం స్పష్టం చేశారు. 25.35 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, ఈ మూడేళ్లలోనే రైతుల కోసం రూ.1.78 లక్షల కోట్లు వెచ్చించామని వివరించారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లపాటు పడావు పెట్టి, కృష్ణా జలాలను నాటి ఏపీ సీఎం జగన్‌కు కేసీఆర్ రాసిచ్చారని ఆరోపించారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే నేడు కృష్ణా జలాలు ఏపీకి తరలిపోతున్నాయని, పాలమూరు బిడ్డగా ఈ ప్రాంత ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్లందిస్తానని రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.



హైదరాబాద్ వాసులకు గుడ్ న్యూస్..

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్, హైదరాబాద్ నగరంలో తన కొత్త రిటైల్ స్టోర్‌ను ప్రారంభించబోతున్నట్టు అధికారికంగా ప్రకటించింది. 'యాపిల్ కూకట్‌పల్లి' పేరుతో రానున్న ఈ స్టోర్‌ను డిసెంబర్ 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు లాంఛనంగా ప్రారంభించనున్నారు. కూకట్‌పల్లిలోని లేక్ షోర్-వై జంక్షన్ మాల్‌లో ఇది ఏర్పాటు కానుంది. దేశంలో యాపిల్‌కు ఇది ఏడో స్టోర్ కాగా, హైదరాబాద్ ఆరో నగరంగా నిలిచింది. ఈ స్టోర్ ప్రారంభానికి ముందు, యాపిల్ ఒక ప్రత్యేకమైన బారికేడ్‌ను ఆవిష్కరించింది. హైదరాబాద్‌కు ఉన్న 'ముత్యాల నగరం' అనే గుర్తింపును ప్రతిబింబించేలా, ముత్యం స్ఫూర్తితో రూపొందించిన లోగోను ఇందులో ప్రదర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ముత్యాలను శుద్ధి చేసే హైదరాబాద్ వారసత్వానికి ఇది నిదర్శనమని యాపిల్ వివరించింది. వినియోగదారుల కోసం ప్రత్యేకమైన యాపిల్ కూకట్‌పల్లి వాల్‌పేపర్లు, స్టిక్కర్లను కూడా యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ స్ఫూర్తితో ఒక ప్రత్యేక యాపిల్ మ్యూజిక్ ప్లేలిస్ట్‌ను కూడా రూపొందించింది. ఈ కొత్త స్టోర్‌లో కస్టమర్లు ఐఫోన్ 18 ప్రో సిరీస్, ఐఫోన్ డ్యుయో, మ్యాక్‌బుక్ ప్రో, హోమ్‌వ్యూ వంటి యాపిల్ ఉత్పత్తుల పూర్తి శ్రేణిని కొనుగోలు చేయవచ్చు. నిపుణుల సలహాలు, సూచనలు కూడా పొందవచ్చు. ఫోటోగ్రఫీ, వీడియో, డ్రాయింగ్‌లపై ప్రత్యేక వర్క్‌షాప్‌లను కూడా యాపిల్ నిర్వహించనుంది. ఇప్పటికే హైదరాబాద్‌లో యాపిల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, రిటైల్ కస్టమర్ కేర్ బృందాలు ఉన్నాయని కంపెనీ గుర్తుచేసింది. గత ఏడాది సెప్టెంబర్ నుంచి ముంబై, నోయిడా, బెంగళూరు, పుణె నగరాల్లో యాపిల్ కొత్త స్టోర్లను తెరిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు హైదరాబాద్‌లోనూ అడుగుపెట్టడంతో టెక్ ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భారతీయ టెక్కీలకు ఐబీఎం ఝలక్..

ప్రముఖ టెక్ దిగ్గజం ఐబీఎం (ఐబీఎం), అమెరికాలో పనిచేస్తున్న తమ ఉద్యోగులకు భారీ షాకిచ్చింది. తమ కన్సల్టింగ్ విభాగంలో పనిచేస్తున్న విదేశీ ఉద్యోగులకు వర్క్ వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌లను నిలిపివేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ఈ నిర్ణయంతో ప్రభావితమైన ఉద్యోగులు ఈ ఏడాది చివరి నాటికి అమెరికా వెలుపల ఉన్న ఐబీఎం శాఖకు బదిలీపై వెళ్లడం లేదా కంపెనీని వీడడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ప్రధానంగా హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్న భారతీయ టెక్కీలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఐబీఎంలో అతిపెద్ద విభాగమైన కన్సల్టింగ్ యూనిట్‌లో ప్రపంచవ్యాప్తంగా 1,50,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. తాజా నిర్ణయం వల్ల ఎంతమంది ఉద్యోగులపై ప్రభావం పడుతుందనే కచ్చితమైన సంఖ్యను కంపెనీ వెల్లడించలేదు. ప్రభావిత ఉద్యోగులతో వ్యక్తిగతంగా సమావేశాలు నిర్వహించి, ఈ విషయాన్ని తెలియజేసింది. దేశం విడిచి వెళ్లడానికి లేదా కంపెనీలోనే మరో దేశంలోని ప్రాజెక్టుకు మారడానికి కేవలం మూడు వారాల గడువు ఇచ్చింది. బదిలీని నిరాకరించి, కంపెనీని వీడేవారికి మూడు నెలల



వేతనాన్ని పరిహారంగా చెల్లించనున్నట్లు తెలిపింది. డిసెంబర్ 31, 2026 వారి చివరి పనిదినంగా ఉంటుందని పేర్కొంది. ఈ నిర్ణయంపై ఐబీఎం ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. "ప్రతిభావంతుల కొరతను అధిగమించడానికి గతంలో అమెరికా హై-స్కిల్డ్ వీసా ప్రోగ్రామ్‌లను ఉపయోగించుకున్నాం. కానీ కొన్ని సంవత్సరాలుగా వాటి వినియోగం తగ్గుతూ వస్తోంది. నైపుణ్యాల లభ్యత, క్లయింట్ల అవసరాలు మారినందున, కన్సల్టింగ్ విభాగంలో చాలా వరకు పోస్టులకు వీసా, గ్రీన్ కార్డ్ స్పాన్సర్‌షిప్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం" అని వివరించారు. అయితే, ఈ విధానం ఐబీఎంలోని అన్ని విభాగాలకు వర్తించదని స్పష్టం చేశారు.

ప్రస్తుతం అమెరికా వెలుపల ఉన్న కన్సల్టింగ్ ఖాళీల్లో ఎక్కువ భాగం భారత్‌లోనే ఉన్నాయి. నవంబర్ 19 నాటికి ఐబీఎం కెరీర్స్ పోర్టల్‌లో విదేశాల్లో 1,278 ఖాళీలు ఉండగా, అందులో 1,125 ఉద్యోగాలు భారత్‌లోనే ఉన్నాయి. సింగపూర్, యూకేలలో కొన్ని ఖాళీలు ఉన్నాయి. అయితే, భారత్‌కు బదిలీపై వెళితే జీతాల్లో భారీగా కోత పడుతుందని, దాదాపు 80 శాతం వరకు తగ్గుదల ఉండొచ్చని ఉద్యోగుల్లో ఒక అంచనా ప్రచారంలో ఉంది. ఈ విషయాన్ని కంపెనీ అధికారికంగా ధృవీకరించలేదు. ట్రంప్ పరిపాలనలో హెచ్-1బీ వీసాలపై కఠిన నిబంధనలు, గ్రీన్ కార్డ్ ప్రక్రియల్లో ఆంక్షలు విధించడం వంటి పరిణామాల నేపథ్యంలో ఐబీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. మారుతున్న క్లయింట్ అవసరాలు, కార్మిక మార్కెట్లకు అనుగుణంగా కంపెనీలు తమ గ్లోబల్ టాలెంట్ వ్యూహాలను ఎలా మార్చుకుంటున్నాయో చెప్పడానికి ఐబీఎం నిర్ణయం ఒక ఉదాహరణగా నిలుస్తోందని వారు విశ్లేషిస్తున్నారు.

దేశంలోకి మళ్ళీ 'గోల్డ్ స్పాట్'!

(మొదటి పేజీ తరువాయి)

ఈరోజు మార్కెట్లో ఎన్నో రకాల విదేశీ బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ పాత తరం భారతీయులకు గోల్డ్ స్పాట్ పేరు వినిపిస్తే చాలు.. చిన్ననాటి రోజుల గుర్తుకు వస్తాయి. ఇప్పుడు అదే బ్రాండ్ మళ్లీ మార్కెట్లోకి రానుండడం నిజంగా ఆనందించదగ్గ విషయం.

అప్పట్లో ట్రెండ్ సెట్టర్..

1980 బ్యాక్ డ్రాప్ సినిమా అంటే చాలు.. ఒక్క ఫ్రేమ్లో అయినా గోల్డ్ స్పాట్ ను చూపించాల్సిందే. అటువంటి గోల్డ్ స్పాట్ మళ్లీ వస్తుండడం నిజంగా శుభ పరిణామం. ఆ రుచులు మరోసారి పంచబోతోంది. అయితే ఈ గోల్డ్ స్పాట్ కంపెనీ వెనుక గొప్ప చరిత్ర ఉంది. కోట్లాదిమంది అభిమానాన్ని సొంతం చేసుకుంది. కానీ అనుకోకుండా ఆ బ్రాండ్ కనుమరుగయ్యింది. ఇప్పుడు మళ్లీ తెరపైకి వస్తుండడం నిజంగా శుభ పరిణామం. 1952లో గోల్డ్ స్పాట్ ప్రయాణం ప్రారంభమైంది. అప్పట్లో భారతీయ శీతల పానీయాల మార్కెట్లో విదేశీ కంపెనీల ప్రభావం అధికంగా ఉండేది. దేశీయ బ్రాండ్లకు కూడా అవకాశాలు ఉండేవి. ఈ నేపథ్యంలో పార్లే సంస్థ ఆరెంజ్ ఫ్లవర్ తో గోల్డ్ స్పాట్ ను తీసుకొచ్చింది. సమస్త కు చెందిన పార్లే గోల్డ్ స్టార్ పెప్పర్ మెంట్ ఉత్పత్తి పేరు నుంచి ఈ బ్రాండ్ కు పేరు వచ్చింది.

గొప్ప ప్రత్యేకత..

ఆరెంజ్ రంగు, తీయని రుచి, తాగిన తర్వాత నాలుక పై మిగిలే ప్రత్యేకమైన ఫిజ్.. ఇవి గోల్డ్ స్పాట్ కు ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. ముఖ్యంగా పిల్లలు, యువతను లక్ష్యంగా చేసుకున్న ఈ బ్రాండ్ క్రమంగా భారతీయ కుటుంబాల్లో భాగమైంది. పుట్టినరోజు వేడుకలు, వేసవి సెలవులు, స్నేహితులతో బయటకు



వెళ్లిన సందర్భాలు.. ఇలా అన్నిచోట్ల గోల్డ్ స్పాట్ భాగమయ్యింది. ఆ రోజుల్లో కూల్ డ్రింక్ కొనుక్కోవడం అంటే సాధారణ విషయం కాదు. ఇంట్లో పెద్దవాళ్లు బాటిల్ కొనిస్తే పిల్లలకు పండుగ. షాపు దగ్గర బాటిల్ మూత తీసే శబ్దం నుంచి గ్లాసులో పోసినప్పుడు వచ్చే నురగ వరకు.. ఆ అనుభవంలోనే ఒక ప్రత్యేకమైన ఆనందం ఉండేది. అంతలా అందరి మధ్యలో పెనవేసుకుపోయింది.

గోల్డ్ స్పాట్ కు 1980 మధ్యకాలంలో వచ్చిన ది జింగ్ థింగ్ ప్రచారం బ్రాండ్ కు మరింత గుర్తింపుని తీసుకొచ్చింది. ఈ ప్రకటనల్లో అప్పటి యువతకు నచ్చే ఆధునిక దుస్తులు, ఉత్సాహభరితమైన సంగీతం, డాన్సులు, స్వేచ్ఛగా జీవించే జీవనశైలిని చూపించేవారు. దీంతో గోల్డ్ స్పాట్ కేవలం పిల్లలు తాగే పానీయంగా కాకుండా యువతను ఆకట్టుకునే బ్రాండ్ గా మారింది. లివ్వా లిటిల్ హాట్.. చిప్ప గోల్డ్ స్పాట్ అనే ప్రచార వాక్యంలో కూడా అప్పట్లో ప్రత్యేకంగా నిలిచింది. నటి రేఖ తన కెరీర్ ప్రారంభ దశలో గోల్డ్ స్పాట్ ప్రకటనలో కనిపించడం ఈ బ్రాండ్ చరిత్రలో ఆసక్తికరమైన అంశం. ఆ ప్రకటనకు ప్రముఖ దర్శకుడు బెనెగల్ దర్శకత్వం వహించడం విశేషం. ఈ ప్రకటనల ద్వారా బ్రాండ్ కు ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వాన్ని సృష్టించడం, వినియోగదారుల్లో భావోద్వేగా అనుబంధాన్ని పెంచడం గోల్డ్ స్పాట్ విజయానికి ప్రధాన కారణాలు. అయితే 1977లో నిబంధనలకు సంబంధించిన వివాదాల నేపథ్యంలో కోకో కోల భారత్ మార్కెట్ నుంచి నిష్క్రమించింది. ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంది పార్లే. గోల్డ్ స్పాట్ తో పాటు లిమ్కా, తంసప్ వంటి బ్రాండ్లకు ఆదరణ పెరిగింది. తర్వాత కాలంలో మాజా చేరింది. కోకో కోలా రుచికి భిన్నంగా ఆరెంజ్ ఫ్లేవర్ తో వినియోగదారులను ఆకట్టుకుంది గోల్డ్ స్పాట్. అయితే భారత మార్కెట్లో 1993లో తిరిగి అడుగు పెట్టింది కోకోకోలా. పార్లే గ్రూప్ కు చెందిన పలు పానీయాల బ్రాండ్లను కొనుగోలు చేసింది. గోల్డ్ స్పాట్ తో పాటు థమ్సప్, లిమ్కా, మాజా, సిట్రా వంటి బ్రాండ్లు కూడా ఈ ఒప్పందంలో భాగస్వామ్యం అయ్యాయి. అయితే గోల్డ్ స్పాట్ కు తర్వాతే ఎదురైన పరిణామాలు అభిమానులను తీవ్ర నిరాశపరిచాయి. గోల్డ్ స్పాట్ కు ఉన్న ఆదరణను తగ్గించే క్రమంలో కోకో కోల ఆ ప్రోడక్ట్ ను నిలిపివేసింది. దీంతో దేశీయ శీతల పానీయ పరిశ్రమ నుంచి గోల్డ్ స్పాట్ కనుమరుగయ్యింది ఫలితంగా గోల్డ్ స్పాట్ ను ఇష్టపడే వినియోగదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే ఇప్పుడు అదే కోకో కోలా కంపెనీ 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత గోల్డ్ స్పాట్ డ్రింకును భారతదేశ మార్కెట్లో విడుదల చేస్తుండడంతో.. దానికి ఇష్టపడే వినియోగదారుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. భారత మాజీ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోని, ఆయన భార్యతో కూడిన గోల్డ్ స్పాట్ క్యాన్ ల చిత్రాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ
శుక్రవారం
27-11-2026
3



హైదరాబాద్ మరో బెంగళూరు కాకూడదు..

ట్రాఫిక్‌పై డీజీపీ సీవీ ఆనంద్ కీలక హెచ్చరిక

ఐటీ ఉద్యోగుల టైమింగ్స్ మార్చాల్సిందేనా? ట్రాఫిక్‌పై డీజీపీ కీలక ప్రతిపాదనలు!

కంపెనీల షిఫ్టుల సమయాల్లో మార్పులు తీసుకురావాలని సూచన

ప్రజా రవాణా వినియోగం పెంచుకోవాలని ఉద్యోగులకు విజ్ఞప్తి

ఫ్లైఓవర్లు, ప్రత్యేక బస్ లేన్ల ఏర్పాటుపై ప్రతిపాదనలు

హైదరాబాద్, నవంబరు 26: ఉదయం ఆఫీసుకు వెళ్లే సమయంలో ఒకే రహదారిపై వేలాది వాహనాలు.. సాయంత్రం విధులు ముగిసిన తర్వాత తిరిగి ఇళ్లకు చేరుకునే క్రమంలో అంతకుమించిన రద్దీ.. ఇదీ ప్రస్తుతం సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో కనిపిస్తున్న పరిస్థితి. ఈ సమస్యకు ఇప్పటి నుంచే పరిష్కారం వెతక్కపోతే భవిష్యత్తులో నగర ప్రయాణాలు మరింత కష్టతరమవుతాయని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. ఐటీ సంస్థల పనివేళలను వేర్వేరు సమయాల్లో నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. 'సైబరాబాద్ మూవ్స్ ఇన్ 2026' సదస్సులో పాల్గొన్న ఆయన నగర ట్రాఫిక్ నిర్వహణపై పలు ప్రతిపాదనలు చేశారు. సైబరాబాద్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో రహదారులపై వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని డీజీపీ వివరించారు. ఐటీ సంస్థలన్నీ దాదాపు ఒకే సమయానికి కార్యకలాపాలు ప్రారంభించడం, ముగించడం వల్ల ప్రధాన రహదారులపై ఒత్తిడి అధికమవుతోందన్నారు. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలో అంతర్గత రోడ్ల మధ్య సరైన అనుసంధానం లేకపోవడం సమస్యను మరింత తీవ్రం చేస్తోందని చెప్పారు. వర్షాలు కురిసినప్పుడు వాహనదారులు గంటల తరబడి రహదారులపైనే గడపాల్సి వస్తోందని పేర్కొన్నారు. పరిస్థితిని చక్కదిద్దకపోతే హైదరాబాద్ కూడా బెంగళూరులో మాదిరి తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు జూబ్లీహిల్స్, కేబీఆర్ పార్క్ ప్రాంతాల్లో అమలవుతున్న తరహాలో వన్‌వే లూప్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కూడళ్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లు, అవసరమైన చోట యూటర్న్‌లు అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఐటీ ఉద్యోగుల ప్రయాణాలకు ప్రత్యేక క్యారేజ్ వేలు, ఎదురుదిశలో బస్సులు నడిపేందుకు కౌంటర్ ఫ్లో బస్ లేన్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని తెలిపారు. మియాపూర్ వంటి ప్రాంతాల్లో రహదారుల విస్తరణ పనులకు వేగం పెంచాలని, ఐటీ కంపెనీల సహకారంతో ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

కేవలం 30 నిమిషాల్లో పోగొట్టుకున్న నగదు గుర్తింపు



రూ.31,240 నగదు స్వాధీనం బాధితుడికి అప్పగింత!

సిసిటివి ఫుటేజ్ ఆధారంగా ఆటోను గుర్తించిన హద్నూర్ పోలీసులు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 26: పోగొట్టుకున్న నగదును కేవలం 30 నిమిషాల్లో గుర్తించి బాధితుడికి తిరిగి అందజేసి హద్నూర్ పోలీసులు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. సిసిటివి ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రూ.31,240 నగదును సురక్షితంగా బాధితుడికి అప్పగించారు.వివరాల్లోకి వెళితే.. శంశోద్దిన్‌పూర్ గ్రామానికి చెందిన యాదయ్య గురువారం ఉదయం 11:45 గంటల సమయంలో జహీరాబాద్ నుంచి తన గ్రామానికి ఆటోలో ప్రయాణించాడు. గంగ్వార్ వద్ద దిగే సమయంలో తొందరలో తన బ్యాగును ఆటోలోనే మరిచిపోయాడు. ఆ బ్యాగులో రూ.31,240 నగదు ఉండటంతో వెంటనే హద్నూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు.వెంటనే స్పందించిన హద్నూర్ ఎస్ఐ సుజిత్, పోలీసు సిబ్బంది రవికుమార్ సహాయంతో సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. బాధితుడు ప్రయాణించిన ఆటోను గుర్తించి, అది హద్నూర్ గ్రామానికి చెందిన సద్దాం అనే వ్యక్తికి చెందినదిగా నిర్ధారించారు. వెంటనే ఆటో డ్రైవర్‌ను సంప్రదించి బ్యాగులోని రూ.31,240 నగదును స్వాధీనం చేసుకుని బాధితుడు యాదయ్యకు సురక్షితంగా తిరిగి అందజేశారు.పోలీసుల సేవలపై బాధితుడి ప్రశంసలు తాను పోగొట్టుకున్న నగదును అతి తక్కువ సమయంలో గుర్తించి తిరిగి అందజేసిన పోలీసులకు యాదయ్య కృతజ్ఞతలు తెలుపుతూ.. వారి పనితీరును ప్రశంసించారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి పోలీసులు కృషి చేస్తున్నారని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఎలాంటి ఆపద లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా ప్రజలు డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని అధికారులు సూచించారు.

వైసిపి వ్యూహకర్తగా కపిల్ సాహు!

సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆ పార్టీ ధైర్యం కూడా తీసుకొని గట్టి పోరాటాలే చేయడం ప్రారంభించింది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తోంది. అయినా సరే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం ఎదురైంది. తొలుత మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన ఆ పార్టీ పరిషత్ ఎన్నికల్లో కూడా చేతులెత్తేసింది. పంచాయితీ ఎన్నికల్లో సైతం కోటని హవా చాటే ఛాన్స్ కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో గెలవడం అంత ఈజీ కాదు అని తేలిపోయింది. అందుకే జగన్మోహన్ రెడ్డి వ్యూహాలు పన్నుతున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్తను నియమించేందుకు సిద్ధపడుతున్నారు. తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కపిల్ సాహు రాజకీయ వ్యూహ కర్తగా నియమితులు అవుతారన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో బలంగా సాగుతోంది.

ఐ ప్యాక్ కు సేవలు..

గతంలో ఐప్యాక్ లో పనిచేసేవారు కపిల్ సాహు. ఇటీవల జరిగిన తమిళనాడు టీవీ కె పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించారు. విజయ్ ను కరూర్ తొక్కిసలాట, వ్యక్తిగత వివాదాలు చుట్టుముట్టినా సరే పక్కా స్ట్రాటజీతో టీవీ కె పార్టీని, విజయ్ ను ప్రజల్లోకి తీసుకెళ్లారని చెబుతున్నారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ ఘనవిజయం సాధించిన తర్వాత కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు ఏపీలోనూ ప్రముఖంగా వినిపిస్తోంది. త్వరలో జగన్ పాదయాత్ర, 2029 ఎన్నికల లక్ష్యంగా చేసుకొని వ్యూహాలు రూపొందించేందుకు కపిల్ సాహును రాజకీయ వ్యూహకర్తగా నియమిస్తారని ప్రచారం జోరుగా సాగుతోంది. కానీ అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు.

అప్పట్లో భారీ విజయం..

2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా పనిచేసే భారీ విజయాన్ని అందించారు. 2024 ఎన్నికల్లో ఐప్యాక్ నుంచి వచ్చిన బుషిరాజ్ సింగ్ ఆ బాధ్యతలను తీసుకున్నారు. అయినా సరే వైసీపీకి ఓటమి తప్పలేదు. అందుకే ఇప్పుడు బలమైన వ్యూహకర్తను నియమించుకొని 2029 ఎన్నికలలో గెలవాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళికగా తెలుస్తోంది. కపిల్ సాహు కు స్ట్రాటజిస్ట్గా దాదాపు 10 ఏళ్ల అనుభవం ఉంది. ఆయన సొంతంగా ఓ సంస్థను ఏర్పాటు చేసుకున్నట్లు చెబుతున్నారు. 2019లో సిక్కిం ఎన్నికలు, 2024లో ఆఫ్ విస్తరణ, కాంగ్రెస్ పార్టీకి ప్రచార కార్యక్రమాల్లో పనిచేసిన అనుభవం ఉంది. తమిళనాడు లో విజయ్ గెలుపులో కూడా కీలక పాత్ర పోషించడంతో ఆయన వైపు జగన్ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 శుక్రవారం 27-11-2026

అభివృద్ధి వద్దు.. అంధకారమే ముద్దు అన్నట్లుగా ఎమ్మెల్యే కృష్ణారావు తీరు!

సొంత ప్రయోజనాలకు గండి పడుతుందనే బీఆర్ఎస్ నేతల ఆందోళన

నిరుపయోగ భూముల అభివృద్ధితో వేలాది మందికి ఉపాధి అవకాశాలు

ట్రక్ డ్రైవర్లు, స్థానికులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి హెచ్ఎండీఏ ట్రక్ పార్క్ భూముల వేలం విషయంలో స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద చేస్తున్న ఆందోళనలు కేవలం సొంత ప్రయోజనాలను కాపాడుకోవడానికేనని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం కూకట్‌పల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

వ్యక్తిగత లబ్ధి కోసమే రాద్ధాంతం

"అభివృద్ధి వద్దు, అంధకారమే ముద్దు అన్నట్లుగా ఎమ్మెల్యే కృష్ణారావు ఆలోచన ఉంది. ఆ స్థలం ద్వారా వ్యక్తిగతంగా లబ్ధి పొందాలని ఎమ్మెల్యే కృష్ణారావు, కొందరు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేసుకున్న ప్రణాళికలు ప్రభుత్వ నిర్ణయంతో నిర్వీర్యమయ్యాయి. ఆ ఆక్రోశంతోనే వారు ఇప్పుడు ట్రక్ డ్రైవర్లు, చిరు వ్యాపారుల పేరుతో రాద్ధాంతం చేస్తున్నారు" అని బండి రమేష్ మండిపడ్డారు. అక్కడ ఉన్న టీ స్టాళ్లు, భోజన హోటళ్లు, సిగరెట్ దుకాణాలు వంటి సుమారు 20 మంది చిరు వ్యాపారులు కూడా ఉచితంగా ఉండటం లేదని, కొందరు బీఆర్ఎస్ నాయకులకు అద్దెలు చెల్లిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

వేలాది మందికి ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ప్రస్తుతం అక్కడ కేవలం 20 మంది చిరు వ్యాపారులు మాత్రమే ఉన్నారని, ఈ ప్రాంతంలో పారదర్శక ఈ-వేలం ద్వారా భారీ నిర్మాణాలు, వ్యాపార సముదాయాలు రావడం వల్ల భవిష్యత్తులో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు. నిరుపయోగంగా ఉండి కబ్జాలకు గురయ్యే ప్రమాదం ఉన్న భూములను అభివృద్ధిలోకి తీసుకురావడం వల్ల స్థానికంగా మౌలిక వసతులు పెరిగి, విస్తృతమైన ప్రజా ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు.



పదేళ్ల పాలనలో ఏం చేశారు?

13 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న మాధవరం కృష్ణారావు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్, కోకాపేట వంటి ప్రాంతాల్లో వేల ఎకరాల ప్రభుత్వ భూములను విక్రయించినప్పుడు ప్రజా అవసరాలు గుర్తుకు రాలేదా అని బండి రమేష్ నిలదీశారు. ట్రక్ పార్క్ డ్రైవర్లకు కనీసం మంచినీరు, మరుగుదొడ్ల వసతి కూడా కల్పించలేదని, ఐడీఎల్ చెరువు పరిసరాల్లో ప్రణాళిక లేకుండా ఆకాశహర్మ్యాలకు అనుమతులు ఇచ్చి కూకట్‌పల్లిని ట్రాఫిక్ సమస్యల వలయంగా మార్చారని విమర్శించారు. హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వల్లే ఆందోళనకారులను అదుపులోకి తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

స్థానికులు, కార్మికులకు పూర్తి భరోసా

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ. 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. నాడు భూములు ఇచ్చిన కుటుంబాల త్యాగాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, ట్రక్ డ్రైవర్లు, రవాణా కార్మికుల ఉపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని బండి రమేష్ హామీ ఇచ్చారు. స్థానికుల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కూకట్‌పల్లి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, బీఆర్ఎస్ నేతలు రాజకీయ డ్రామాలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.



ఆర్ .వి ట్రావెల్ ఎక్స్ పో - 2026-2027 భారీ డిస్కౌంట్ మేళా

కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : రెండు దశాబ్దాలకు పైగా టూర్స్ అండ్ ట్రావెల్స్ రంగంలో అపార అనుభవం.. లక్షలాదిమంది కస్టమర్ల విశ్వాసంతో యాత్ర ప్రపంచంలో దూసుకుపోతూ ఇరు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలచే అవార్డులను సొంతం చేసుకున్న తెలుగు ప్రజల ఆత్మీయ నేస్తం ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ ట్రావెల్ ఎక్స్ పో 2026-2027 తో మీ ముందుకు వస్తుంది . ఈ ఎక్స్ పోలో కేరళ ,తమిళనాడు, అమర్ నాథ్, చార్ధామ్, ముక్తినాథ్, సిమ్లా -మనాలి వంటి అనేక దేశీయ యాత్రలు - కైలాస్ మానస సరోవర్, ఆస్ట్రేలియా, సింగపూర్, యూరప్, దుబాయ్, శ్రీలంక, సింగపూర్, మలేషియా వియత్నాం, బాలి వంటి అనేక అంతర్జాతీయ యాత్రలకు సంబందించిన 100 కు పైగా ఆకర్షణీయమైన టూర్ ప్యాకేజీల పై భారీ డిస్కౌంట్ కలదు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న కస్టమర్లకు డొమెస్టిక్ టూర్స్ పై 10% & ఇంటర్నేషనల్ టూర్స్ పై 5% డిస్కౌంట్ కల్పిస్తున్నారు. ఆర్వీ సంస్థల అధినేత ఆర్.వి రమణ ఈ అద్భుత అవకాశాన్ని ప్రతి ఒక్కరు తప్పక సద్వినియోగం చేసుకోగలరని విన్నవించుకున్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 8106201230,7032666925.

సంవిధాన్ రక్షా మార్చ్‌ను విజయవంతం చేసిన కూకట్‌పల్లి 249వ డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు



కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటం, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడం అనే లక్ష్యంతో నిర్వహించిన సంవిధాన్ రక్షా మార్చ్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి 249వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని చాటారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో ప్రతి కార్యకర్త బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, సహకరించిన వారందరికీ కూకట్‌పల్లి 249వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.



వైద్య సేవలకు కలెక్టర్ ప్రశంసలు.

నేరేడుచర్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ నాగినికి పలువురి అభినందనలు

క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల: ప్రభుత్వ వైద్య రంగంలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారిణి డాక్టర్ పున్న నాగినిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం అభినందించారు. వైద్య సేవల పట్ల ఆమె చూపుతున్న నిబద్ధత, అంకితభావంతో పాటు ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించిన కలెక్టర్ గురువారం ఆమె ప్రశంస పత్రం అందించి ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఆమె చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అభినందనలు అందుకోవడం పట్ల డాక్టర్ పున్న నాగిని హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు వైద్య సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.



భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటి



భారత రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కల్పించే మహోన్నత మార్గదర్శకం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : కూకట్‌పల్లి భారతీయ జనతా పార్టీ క్యాంప్ కార్యాలయంలో 77వ సంవిధాన్ దివస్ (రాజ్యాంగ దినోత్సవ) వేడుకలను డివిజన్ అధ్యక్షుడు పి. దుర్గా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగానికి గౌరవ వందనం చేసి, రాజ్యాంగ విలువలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటని, ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవంతో జీవించే అవకాశాన్ని కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పన లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దూరదృష్టి, మేధస్సు, అంకితభావం, దేశం పట్ల ఆయనకున్న నిబద్ధత ఎనలేనివని కొనియాడారు. అదేవిధంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ ఆశయాలు, దూరదృష్టి ఆలోచనలు, రాజ్యాంగ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పిస్తూ, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను కూడా గుర్తించి, రాజ్యాంగ విలువలైన సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, దేశభక్తిని పాటిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు అనంత నాగరాజు, దానబోయిన నర్సింగ్, తులసి రామ్, కూకట్‌పల్లి డివిజన్ నాయకులు వినయ్, సంతోష్ గుప్తా, రాఘవేందర్, కొమ్ము ప్రభాకర్, ఫణీంద్ర శర్మ, రాహుల్, రవి తదితరులు పాల్గొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా ర్యాలీలో పాల్గొన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26వ తేదీని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి మౌలిక సూత్రాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంతో కృషి చేసి దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవప్రదమైన జీవనం కల్పించిందని, రాజ్యాంగ ఆశయాలను భావితరాలకు అందించడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రిరి కొండల్ రెడ్డి, భరత్‌నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ల వెంకటేష్ యాదవ్, నాగేశ్వర్ రావు, బాబు, నరేష్ కుమార్, చెన్నకేశవ్, మధు, వెంకటేష్, రాంబాబు, కవిత, శ్రవణ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొని రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా?

డీలిమిటేషన్‌పై ఎంపీ అర్వింద్ కీలక ప్రకటన

నియోజకవర్గాల పునర్విభజన కోసం త్వరలోనే ముసాయిదా బిల్లు వస్తుందని వెల్లడి

కాంగ్రెస్ 'కోటి ఓట్లు--90 సీట్లు' నినాదంపై అర్వింద్ వ్యంగ్యాస్త్రాలు

కృష్ణా, గోదావరి జలాల తరలింపునకు బీఆర్ఎస్ కారణమని ఆరోపణ

నిజామాబాద్, నవంబరు 26 : కృష్ణా, గోదావరి నదుల నీటి విషయంలో తెలంగాణకు జరిగిన నష్టానికి బీఆర్ఎస్ పాలకులే బాధ్యత వహించాలని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించుకెళ్లే పరిస్థితులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు. రాష్ట్ర రాజకీయాలు, సాగునీటి అంశాలపై స్పందించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని అర్వింద్ ప్రస్తావించారు. డీలిమిటేషన్ ప్రక్రియ తప్పకుండా అమలులోకి వస్తుందని, ఇందుకు సంబంధించిన ముసాయిదా బిల్లు త్వరలోనే వెలువడుతుందని వెల్లడించారు. ఈ ప్రక్రియకు సంబంధించి రాష్ట్రంలో చర్చకు అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ అధికారాన్ని నిలబెట్టుకుంటుందన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమాపై ఎంపీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రచారంలో వినిపిస్తున్న 'కోటి ఓట్లు--90 సీట్లు' నినాదం ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయని అన్నారు. ఆ పార్టీ నేతలకు త్వరలోనే వాస్తవ పరిస్థితులు అర్థమవుతాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సాగునీటి హక్కుల అంశంపై బీఆర్ఎస్ వైఖరిని కూడా అర్వింద్ తప్పుబట్టారు. కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి తరలించుకుపోవడానికి ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలే కారణమని ఆరోపించారు.

బడుగు, బలహీన వర్గా లకు డా. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు

తూట్లు పొడవడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది

రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యం... ప్రజాస్వామ్య పరిరక్షణే మా సంకల్పం

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'సంవిధాన్ రక్షక్ మార్చ్'

పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం





కూకట్ పల్లి, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్) : రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో సంవిధాన్ రక్షక్ మార్చ్ (రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ) ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన భారీ ప్రదర్శనలో మంత్రి డా. వాకిటి శ్రీహరి ముదిరాజ్ తో ముఖ్య నేతలతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతు భారత ప్రజాస్వామ్యానికి పునాది మన రాజ్యాంగం. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, ఐక్యత అనే గొప్ప విలువలను ప్రతి పౌరుడికి అందించిన మహోన్నత గ్రంథం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరి హక్కుల రక్షణ కవచమైన రాజ్యాంగాన్ని నీరుగారుస్తూ ప్రజాస్వామ్య న్ని బలహీనపరిచే శక్తులపై పోరాడటం ప్రతి పౌరుడి బాధ్యత. ఓటుహక్కును కాపాడుతూ, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను నిలబెడుతూ, అంబేద్కర్ ఆశ యాలను ఆచరణలోకి తీసుకురావడమే కాంగ్రెస్ సంకల్పం. అధికార అహంకారానికి ప్రజాస్వామ్యమే సమాధానంగా.. నియంతృత్వ పోకడలకు రాజ్యాంగ మే అడ్డుకట్టగా నిలవాలి. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పాలనను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ సంరక్షణ కోసం వాడ వాడలా సంవిధాన్ రక్షామార్చ్ చేపట్టింది అని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు చివరి వరకు పోరాడుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఫణి కుమార్, జహంగీర్, శ్రీకాంత్ ముదిరాజ్, మణికంఠ, బచ్చు మల్లి, సరోజ, లక్ష్మి, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లె నుండి ఢిల్లీ వరకు ఎదిగిన ప్రజా నాయకుడు తోట రామాంజనేయులు

ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యునిగా ఏకగ్రీవ ఎన్నిక

ఏఐఎస్ఎఫ్ మధిర పట్టణ కార్యదర్శి స్థాయి నుండి ఏఐటీయూసీ జాతీయ స్థాయి నాయకత్వం వరకు స్ఫూర్తిదాయక ప్రస్థానం

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తూ, ఒక మారుమూల పల్లె నుండి జాతీయ స్థాయి నాయకత్వం వరకు ఎదిగిన ప్రముఖ కార్మిక, ప్రజా నాయకుడు తోట రామాంజనేయులు అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఈ నెల 22 నుండి 26వ తేదీ వరకు బెంగళూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 43వ జాతీయ మహాసభలలో ఆయన జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఒక సాధారణ గ్రామీణ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక లోకానికి ప్రాతినిధ్యం వహించే జాతీయ సమితిలో స్థానం సంపాదించడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థి ఉద్యమాల పునాది - జైలు నిర్బంధాలు

ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన తోట రామాంజనేయులు చిన్ననాటి నుండే సామాజిక స్పృహ, అన్యాయాన్ని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య మధిర పట్టణ కార్యదర్శిగా తన ప్రజా జీవితానికి అంకురార్పణ చేశారు. విద్యార్థుల హక్కులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ వసతులు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆయన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పాలకుల నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా పోరాడి, జైలు జీవితాన్ని కూడా అనుభవించిన ఘన చరిత్ర ఆయన సొంతం. ఆనాటి విద్యార్థి ఉద్యమాలే ఆయనను ఒక నిబద్ధత కలిగిన, రాజీలేని నాయకుడిగా తీర్చిదిద్దాయి.



ఖమ్మం జిల్లాలో కార్మిక సంఘానికి జవసత్వాలు

విద్యార్థి ఉద్యమాల అనంతరం కార్మిక లోకం పక్షాన నిలిచిన రామాంజనేయులు న్యాయ శాస్త్రములో పట్టబద్రుడైన అనంతరం ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో కార్మిక ఉద్యమానికి కొత్త ఊపిరి పోశారు. అసంఘటిత రంగ కార్మికులు, మున్సిపల్, ఆశా, అంగన్‌వాడీ, భవన నిర్మాణ, హమాలీ, ఆర్టీసీ, సింగరేణి తదితర రంగాల కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వం, నిరంతర పర్యటనలు, కార్మికులకు అండగా నిలిచే తత్వం వల్ల ఖమ్మం జిల్లాలో ఏఐటీయూసీ ఒక బలమైన, తిరుగులేని కార్మిక శక్తిగా ఎదిగింది.

రెండో ఏఎన్ఎం ల పోరాటంలో చారిత్రాత్మక విజయం.

తోట రామాంజనేయులు నాయకత్వ పటిమకు, పోరాట వ్యూహానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రెండో ఏఎన్ఎం ల ఉద్యమం ఒక మచ్చుతునక. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండో ఏఎన్ఎంల సమస్యలను గుర్తించి, వారిని ఏకతాటిపైకి తెచ్చి దాదాపు 4,000 మందిని ఏఐటీయూసీ గొడుగు కిందకు చేర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రెండో ఏఎన్ఎంల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఉంటూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు నాయకత్వం వహించారు.ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో తన వాదనలతో ఒప్పించి, ఎవరూ ఊహించని రీతిలో చారిత్రాత్మక విజయాలను సాధించి పెట్టారు ఏఎన్ఎం ల నోటిఫికేషన్‌లో అదనంగా 400 పోస్టులను పెంచేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయం సాధించారు ,ఉద్యోగ నియామకాల్లో వయోపరిమితిని 45 సంవత్సరాల నుండి 53 సంవత్సరాల వరకు పెంపొందించేలా కృషి చేసి ఎంతో మంది నిరుద్యోగ ఏఎన్ఎంలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి 30 మార్కుల వెయిటేజీ ఇప్పించి వారి ఉద్యోగ భద్రతకు బాటలు వేశారు. ఏఐటియుసి పోరాటం వల్లనే గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ నోటిఫికేషన్ ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసింది.

సమ్మె కాలపు జీతాన్ని ఇప్పించటం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వివిధ రంగాల్లో దాదాపు 30కి పైగా సమ్మెలు జరిగాయి. కానీ ఏ ఒక్క సమ్మెకు కూడా ప్రభుత్వం సమ్మె కాలపు వేతనాన్ని మంజూరు చేయలేదు. కేవలం తోట రామాంజనేయులు నాయకత్వంలో జరిగిన రెండో ఏఎన్ఎంల సమ్మెకు మాత్రమే ప్రభుత్వం దిగివచ్చి సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించడం ఆయన పోరాట పటిమకు నిదర్శనం.

రాష్ట్ర స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు గుర్తింపు

ప్రస్తుతం ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామాంజనేయులు సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం, ఇటీవల సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో కరీంనగర్‌లో జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలలో ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంది. ఆ బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే, తాజాగా బెంగళూరులో జరిగిన 43వ జాతీయ మహాసభలలో జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికై ఖమ్మం జిల్లా కీర్తి పతాకను జాతీయ స్థాయిలో ఎగురవేశారు.

అభినందనల వెల్లువ

రాపల్లి అనే చిన్న గ్రామం నుండి ప్రస్థానం ప్రారంభించి, ఢిల్లీ స్థాయిలో కార్మిక విధానాల రూపకల్పనలో భాగస్వామ్యమయ్యే స్థాయికి ఎదిగిన తోట రామాంజనేయులుకు వివిధ ప్రజా సంఘాలు, కార్మిక నాయకులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు, రెండో ఏఎన్ఎంలు మరియు రాపల్లి గ్రామస్తులు ఘనంగా అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, బడుగు బలహీన వర్గాలు మరియు కార్మిక లోకానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.



సామాజిక భద్రత పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: ఆర్బీఐ ఎంజీఎం చిరంజీవి

క్రైమ్ మిర్రర్, కోదాడ (అనంతగిరి): బ్యాంకులు అందిస్తున్న సామాజిక భద్రత పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆర్బీఐ ఎంజీఎం చిరంజీవి కోరారు. అనంతగిరి మండలంలోని త్రిపురారం గ్రామంలో జన సురక్ష కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ సైబర్ నేలల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. బ్యాంకులందిస్తున్న వివిధ రకాల పథకాలు అన్నిటిని కూడా ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని వినియోగించుకోవాల్సిందిగ కోరారు...కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలతో చనిపోయిన త్రిపురారం గ్రామానికి చెందిన గరిడేపల్లి నాగులు,చనుపల్లి గ్రామానికి చెందిన ఎర్రమళ్ళ లచ్చయ్య ల కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా రెండు లక్షల బీమా చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎల్డీఎం నాగ వెంకటప్రసాద్ , ఎస్బిఐ ఆర్ఎం అనిల్ కుమార్, ఆర్బివో ఎఫ్ఐ మేనేజర్ మూర్తి, ఎస్బిఐ త్రిపురారం మేనేజర్ కట్ట నాగరాజు , బ్యాంకు ఉద్యోగులు, గ్రామ సర్పంచ్ జ్యోతి , కోదాడ సిఎఫ్ఎల్ సతీష్, అశోక్, సత్యనారాయణ కౌన్సిలర్స్, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.





ఖమ్మం లో ఘనంగా జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం వయో వృద్ధుల వన సమారాధన



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : ఖమ్మం జిల్లా వయోవృద్ధుల ఖమ్మం జిల్లా సంఘం అధ్వర్యములో వయోవృద్ధుల వారోత్సవములో భాగంగా వన సమారాధన ఖమ్మం నగరం ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి పక్కన గల మామిడి తోట లో ఘనంగా నిర్వహించారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన బుధవారం జరిగిన వన సమారాధన మహోత్సవములో మహిళలకు క్రీడలు నిర్వహించి తదనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమములో ఆకుల గణపతి రాజు పాటలతో అనందింపజేసారు. అదే విధంగా మిమిక్రి కళాకారులచే వివిధ సన్నివేశాలు పాటలతో అందరిని అలరించారు. ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. వెలిగేటి చంద్రమోహన్ సేవా దృక్పధం ను ఈ సందర్భంగా కొనియాడారు.అనంతరం కార్యక్రమంలో వయో వృద్ధుల సంఘం కార్యవర్గ సభ్యులను 70 నుంచి 80 సంవత్సరాలు దాటిన సభ్యులను సన్మానించారు.సన్మాన గ్రహితులలో సాదినేని జనార్ధన్ రావు దంపతులు వై కుటుంబరావు దంపతులు వేగినాటి లక్ష్మయ్య ఆకు లక్ష్మీనారాయణ మేకల బిక్షమయ్య వల్లాల నమశ్శివాయ ఆకుల గజపతిరాజు షేక్ హుస్సేను రాములు విశ్వనాథం కృష్ణమాచార్యులు దుగ్గినేని శ్రీనివాసరావు పొదిల రామనారాయణ లక్ష్మీనారాయణ సముద్రాల సత్యనారాయణ హుండీల రాజారావు సాదినేని రాఘవయ్య కృష్ణమూర్తి జగన్మోహన్రావు రంగస్వామి మురళి రవీందర్రావు నారాయణరెడ్డి ఇబ్రహీం ఉపేందర్ సాంబశివరావు కృష్ణమూర్తి రాయల వెంకటేశ్వర్లు జి నాగభూషణం కటకం పిచ్చయ్య కృష్ణమూర్తి జిల్లా అధ్యక్షులు డా. వెలిగేటి చంద్రమోహన్– డాక్టర్ ఎలిగేటి విజయలక్ష్మి జిల్లా కార్యదర్శి జనార్ధన్ రావు కోశాధికారులు కె. సత్యనారాయణ రెడ్డి ఏ గోవర్ధన్ రావు కే దాసు నరసయ్య కోమటి లింగమూర్తి జిల్లా కార్యదర్శి జెల్లా వెంకస్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు మూలగుండ్ల శ్రీహరి సభ్యులు డా.బి.సుశీల జే ఉపేందర్ రెడ్డి ఆంజనేయులు సుధాకర్ షేక్ యాకూబ్ బేగ్ లక్ష్మయ్య,మేకల బిక్షమయ్య తాత రాఘవయ్య రాయల వెంకటేశ్వర్లు రామారావు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సభ్యులు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో హాజరైనారు.

ఓంనగర్ కాలనీ విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

విద్యుత్ శాఖ ఏఈని కలిసి సమస్యలు వివరించిన గోకరి సురేష్ గౌడ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): ఓంనగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి గోకరి సురేష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు గోకరి సురేష్ గౌడ్, ఓంనగర్ కాలనీ అధ్యక్షుడు శ్యాములు గౌడ్‌తో కలిసి విద్యుత్ శాఖ ఏఈని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను ఆయనకు వివరించి, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. విద్యుత్ సరఫరా, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా కాలనీవాసులకు కలుగుతున్న అసౌకర్యాన్ని వివరించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై విద్యుత్ శాఖ ఏఈ సానుకూలంగా స్పందించారు. ఓంనగర్ కాలనీలోని విద్యుత్ సమస్యలను పరిశీలించి, రేపటి రోజునే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో అధికారులు సత్వరమే స్పందించాలని, కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా గోకరి సురేష్ గౌడ్ కోరారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 27-11-2026



ప్రభుత్వ వైద్య కళాశాలలో న్యాయ అవగాహన కార్యక్రమం



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 26: సంగారెడ్డిలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) రూపొందించిన డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ (డాన్) పథకం గురించి వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, యువతపై వాటి ప్రభావం, నివారణ చర్యలు, బాధితులకు అందుబాటులో ఉన్న సహాయ సేవలు, పునరావాస మార్గాలపై అవగాహన కల్పించారు. అలాగే ర్యాగింగ్ నిషేధ చట్టం, పోక్సో చట్టం, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు పరస్పర గౌరవం, స్నేహభావంతో మెలగాలని సూచించారు. బాలబాలికలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు పోక్సో చట్టం కల్పిస్తున్న రక్షణ, బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం గురించి వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, వ్యక్తిగత సమాచార భద్రత, సైబర్ నేరాల బారిన పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలను గుర్తించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని న్యాయమూర్తి బి. సౌజన్య సూచించారు. చట్టపరమైన సమస్యలు ఎదురైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మతసామరస్యం, సోదరభావానికి ప్రతీకగా ఉర్సు వేడుకలు





గండిపేట(క్రైమ్ మిర్రర్): మతసామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటిచెప్పే ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. మహమ్మద్ బషీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడిమల్కాపూర్ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మిశ్రీ హాజరయ్యారు. వారికి నిర్వాహకులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు ఉర్సు ఉత్సవాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలు, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, అన్ని మతాల పండుగలు, సంప్రదాయాలను గౌరవించడం మన సామాజిక బాధ్యత అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గంగాధర్, గంగతో పాటు పలువురు స్థానిక నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజల సందడితో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మతసామరస్యానికి, సోదరభావానికి నిదర్శనంగా ఉర్సు ఉత్సవాలు నిలిచాయి.

నల్లమల్ల బిడ్డగా అచ్చంపేట అభివృద్ధికి అండగా ఉంటా..

రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

పాలమూరు నేలను కృష్ణా జలాలతో తడిపించే బాధ్యత నాదే.. అచ్చంపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి

కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ.. 6.12 లక్షల కొత్త పింఛన్ల ప్రారంభం

రూ.450 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): నల్లమల్ల బిడ్డగా అచ్చంపేట ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తన రక్తాన్ని చెమటగా మార్చి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అచ్చంపేట ప్రాంతానికి గొప్ప చారిత్రక నేపథ్యం ఉందని, ఈ ప్రాంత చరిత్రను రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి బాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని, కొత్తగా మంజూరైన 6.12 లక్షల చేయూత పింఛన్లను కంప్యూటర్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి, సలేశ్వరం లింగమయ్య వంటి పుణ్యక్షేత్రాలు నల్లమల ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిస్తున్నాయని సీఎం పేర్కొన్నారు. అచ్చంపేటకు గొప్ప చరిత్ర ఉందని, అక్కమాంబ వీరత్వం, ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతు రుణమాఫీతో పాటు వ్యవసాయ రంగానికి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతుల కోసం రూ. 1.78 లక్షల కోట్ల వరకు ఖర్చు చేసి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పాలమూరు జిల్లాలోని అచ్చంపేట, ఎస్ఎల్బీసీ, పాలమూరు--రంగారెడ్డి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, గూడెందొడ్డి తదితర ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం అన్నారు. పాలమూరు బిడ్డగా తనను ప్రజలు రేవంతన్న అని పిలుస్తుంటే ఎంతో ఆనందంగా ఉంటుందని, ఈ ప్రాంత భూములను కృష్ణా జలాలతో తడిపించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక నుంచి ప్రతిరోజూ కృష్ణా జలాలు తరలిపోతున్నాయని, గతంలో జరిగిన ఒప్పందాల వల్ల పాలమూరు ప్రాంతానికి అన్యాయం జరిగిందని విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం పోరాడుతుందని తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని సీఎం వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ క్యాంటీన్లు, హైటెక్ సిటీ పరిసరాల్లో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టామని, ప్రతి ఆడబిడ్డకు సోదరుడిగా అండగా ఉంటానని అన్నారు.





రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, త్వరలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని వెల్లడించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను అన్ని వర్గాలను ఒప్పించి అమలు చేశామని, బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కులగణన చేపట్టి వారి జనాభా ఆధారంగా న్యాయం చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. గిగ్ వర్కర్ల కోసం దేశంలోనే ప్రత్యేక విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. 2030 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత....

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య, వైద్యం, మహిళలకు ఆర్థిక భద్రత, రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సామాజిక భద్రతలో భాగంగా లక్షలాది మందికి పింఛన్లు అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు, వడ్డీ రాయితీలు కల్పిస్తున్నామని వివరించారు. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, బస్సుల నిర్వహణ వంటి అవకాశాలు కల్పిస్తూ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం, మండపం నిర్మాణానికి రూ. 159 కోట్లు, అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి పనులకు సుమారు రూ. 410 కోట్లతో కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం, ఆలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి 75 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలోని మరో 1.50 లక్షల ఎకరాలకు నీరందించేలా కృషి చేస్తామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి....

స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతమని, సాగునీటి సమస్య పరిష్కారంతో పాటు కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయం, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ అభివృద్ధితో పాటు పలు పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ అచ్చంపేట అభివృద్ధి కోసం ముందుగానే రూ. 450 కోట్ల నిధులకు సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయని తెలిపారు. మహిళలకు అందిస్తున్న చీరలు కేవలం కానుకలు మాత్రమే కాకుండా ముఖ్యమంత్రి చూపిస్తున్న ఆప్యాయతకు ప్రతీకలని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ, ఉద్యోగ రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు కులగణన చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, డాక్టర్ రాంచంద్రనాయక్, తోట లక్ష్మీకాంతరావు, డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి, ఈర్లపల్లి శంకర్, బాలూనాయక్, కుందూరు జయవీర్, వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రులు చిత్తరంజన్ దాస్ తదితర ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 27-11-2026
7

ఘనంగా ముగిసిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026

ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్న సైబరాబాద్ కమిషనరేట్

ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేసిన డీజీపీ సి.వి.ఆనంద్









గండిపేట(క్రైమ్ మిర్రర్): హైదరాబాద్ నగర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో గత నాలుగు రోజులుగా అత్యంత ఉత్సాహంగా జరిగిన 3వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ --2026 గురువారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి.వి.ఆనంద్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథిగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ మాట్లాడుతూ కేవలం గత వారం సోమవారం మొదటి సమావేశం నిర్వహించి, డీసీపీలు, అడిషనల్ డీసీపీల నేతత్వంలో కమిటీలను ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలో ఈ డ్యూటీ మీట్‌ను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ప్రారంభోత్సవ రోజున 16 జట్లు నిర్వహించిన మార్చ్--పాస్ట్ అద్భుతంగా ఉందని, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ విధులకు సిద్ధంగా ఉంటారని కమిషనర్ ప్రశంసించారు. నేటి కాలంలో జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలంటే కేవలం కఠోర శ్రమ మాత్రమే సరిపోదని, తెలివైన పనితీరు కూడా ఎంతో అవసరమని సూచించారు. ముంబైలో జరగనున్న అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌కు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున, పతక విజేతలందరూ రాత్రింబవళ్లు సాధన చేయాలని, కోచ్‌లు అత్యుత్తమ శిక్షన అందించి తెలంగాణ పోలీస్ అగ్రస్థాన సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రాంగణం, వసతులు కల్పించిన టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్ట్ సంయుక్తంగా నిర్వహించిన డీజీ(సీఐడీ) చారు సిన్హా నిష్పక్షపాతంగా తీర్పునిచ్చిన న్యాయనిర్ణేతలు ప్రతాప్, రామకష్ణ, పూర్ణచందర్, ఎఫ్ఎస్ఎల్ డాక్టర్ వెంకన్న, సత్యారావు తదితరులు, హైదరాబాద్ కమిషనరేట్ అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యఅతిథి తెలంగాణ డీజీపీ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ తక్కువ వ్యవధిలోనే అత్యుత్తమ వత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించిన వివిధ జోన్లు, ప్రత్యేక విభాగాల నుంచి పాల్గొన్న 421 మంది పోటీదారులకు, 63 మంది పతక విజేతలకు(21 స్వర్ణం, 21 రజితం, 21 కాంస్యం), ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న సైబరాబాద్ కమిషనరేట్ జట్టుకు, ఓవరాల్ వ్యక్తిగత ఛాంపియన్ ఎస్ఐ ఆర్.ప్రేమ్‌సాగర్(సైబరాబాద్)కి హదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పోలీస్ అఖిల భారత ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచిన విషయాన్ని గుర్తు చేస్తూ, వచ్చే నెల ముంబైలో జరగనున్న అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లోనూ అగ్రస్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఎంపికైన రాష్ట్ర జట్లు సభ్యులు అకాడమీలోనే ఉండి కఠోర సాధన కొనసాగడించాలని సూచించారు. జాతీయ డ్యూటీ మీట్ విజేతలకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రావాల్సిన ఇంక్రిమెంట్లు, నగదు రివార్డులు గత 2--3 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వయంగా ఆ ఫైళ్లను పరిశీలించి పెండింగ్ రికార్డులన్నీ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని, ఒకవేళ ప్రభుత్వ స్థాయిలో ఆలస్యమైతే పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుంచి అయినా విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తానని భరోసా ఇచ్చారు. డ్యూటీ మీట్‌లు, స్పోర్ట్స్ మీట్‌లు, పోలీస్ బ్యాండ్, మౌంటెడ్ పోలీస్ వంటి పోలీస్ శాఖ ప్రతిష్టకు, ఆత్మవిశ్వాసానికి , మన శాఖ అనే బాధ్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. భవిష్యత్ నాయకత్వం, సీనియర్ అధికారులు వీటిని ఎన్నడూ నిర్లక్ష్యం చేయకుండా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నిర్వహించే డ్యూటీ మీట్‌లలో మరింత పోటీతత్వం పెంచేందుకు, చిన్న జిల్లాలు, విభాగాలను రేంజ్‌ల వారీగా ఏకీకతం చేసి పెద్ద కమిషనరేట్లతో సమానంగా పటిష్టమైన జట్లను ఏర్పాటు చేయాలని నోడల్ ఏజెన్సీ అయిన సీఐడీ విభాగానికి సూచించారు. దీనిపై రాబోయే 2--3 రోజుల్లోనే సమావేశమై, వచ్చే ఏడాది నుంచి కనీసం నెల రోజుల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అభిలాష బిస్ట్, డీజీ(సీఐడీ) చారు సిన్హా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్, అడిషనల్ సీపీ(క్రైమ్ అండ్ సిటీ) ఎం.శ్రీనివాసులు, అడిషనల్ సీపీ(లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, డీజీపీ(సీఐడీ) నారాయణనాయక్, డీసీపీలు ఆర్.వెంకటేశ్వర్లు, కిరణ్‌ఖారే, శ్రీనివాస్, రక్షిత కష్ణమూర్తి, అరవింద్‌బాబు, చైతన్యకుమార్, లావణ్యానాయక్, కె.వెంకటలక్ష్మి, ఎ.రమణారెడ్డి, విశ్రాంత పోలీసు అధికారులు ప్రతాప్, రామకష్ణ, పూర్ణచందర్, సీనియర్ పోలీసు అధికారులు, న్యాయనిర్ణేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాలమూరు బిడ్డనని చెప్పుకుంటే సరిపోదు..

రైతులకు సాగునీరు ఎప్పుడు ఇస్తారో చెప్పాలి

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై స్పష్టత ఏదీ?

డిండి లిఫ్ట్‌పై ఎందుకు మౌనం? చీమర్ల అర్జున్ రెడ్డి డిమాండ్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: అచ్చంపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై చీమర్ల అర్జున్ రెడ్డి స్పందించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న చిరకాల సాగునీటి సమస్యలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు ప్రజలు ముఖ్యమంత్రి సభకు వచ్చి వినాలనుకున్నది రాజకీయ ప్రసంగాలు కాదని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయి? రైతుల పొలాలకు నీళ్లు ఎప్పుడు అందుతాయి? అనే ప్రశ్నలకు సమాధానమని పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనుల గురించి స్పష్టంగా ప్రస్తావించలేదని విమర్శించారు.కల్వకుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు ఎప్పుడు అందిస్తారో, అచ్చంపేట రైతులకు నీళ్లు ఎప్పుడు విడుదల చేస్తారో ప్రకటించలేదన్నారు. అదేవిధంగా పాలమూరు రైతాంగానికి నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తమవుతున్న డిండి లిఫ్ట్ ప్రాజెక్టు విషయంలోనూ ముఖ్యమంత్రి స్పష్టమైన వైఖరి వెల్లడించలేదని అన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకోవడానికి మాటలు సరిపోవని, ఈ ప్రాంత ప్రజల పట్ల బాధ్యత, రైతాంగం పట్ల చిత్తశుద్ధి కార్యాచరణలో కనిపించాలని పేర్కొన్నారు. ఒకవైపు పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యక్తినని చెప్పుకుంటూ, మరోవైపు ఈ ప్రాంత సాగునీటి సమస్యలపై స్పష్టత ఇవ్వకపోవడం ప్రజల్లో అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. ఈ సందర్భంగా నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, కల్వకుర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని, అచ్చంపేట రైతులకు సాగునీరు అందించే కాలపరిమితిని ప్రకటించాలని, పాలమూరు రైతాంగానికి నష్టం కలిగించే డిండి లిఫ్ట్ ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ప్రసంగాలతో రైతుల పొలాలు పచ్చబడవని, ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరు అందించినప్పుడే పాలమూరు ప్రాంతానికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. పాలమూరు రైతాంగానికి సాగునీరు అందేవరకు, ఈ ప్రాంత సమస్యలకు పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చీమర్ల అర్జున్ రెడ్డి తేల్చి చెప్పారు.

54 అడుగుల ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ

27 నుంచి మూడు రోజుల పాటు మహోత్సవాలు.. 29న విగ్రహావిష్కరణ



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబరు 26: మిర్యాలగూడ పట్టణంలోని నల్గొండ బైపాస్ రోడ్డులో నార్కెట్‌పల్లి--అద్దంకి రాష్ట్ర రహదారిపై ఉన్న వై జంక్షన్ (హనుమాన్ జంక్షన్) వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రతిష్ఠా మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. 54 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహంతో పాటు యంత్ర, శిఖర, ఏకశిలా ధ్వజస్తంభం, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి.మాజీ మున్సిపల్ చైర్మన్లు, ధర్మకర్తలు తిరునగరు భార్గవ్--నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వీనపర్తి లక్ష్మీ గణపతి శాస్త్రి బ్రహ్మత్వంలో మూడు రోజుల పాటు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.27న: ఉదయం గణపతి పూజ, యాగశాల ప్రవేశం, సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణం, రాత్రి జలాధివాసం నిర్వహిస్తారు.28న: ఉదయం మూలమంత్ర, మన్యుపాశుపత హోమాలు, పంచామృతాధివాసాలు నిర్వహిస్తారు. ఉదయం 11.30 గంటలకు పుత్రకామేష్టి హోమం, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవ శోభాయాత్ర, రాత్రి పంచశయ్యాధివాసం జరగనుంది.29న: ఉదయం 10.33 గంటలకు శుభముహూర్తంలో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తారు. అనంతరం 54 అడుగుల అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించి మహాపూర్ణాహుతి, కుంభాభిషేకాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది.ఈ కార్యక్రమ నిర్వాహకులు చిల్లంచర్ల విజయ్‌కుమార్, కర్నాటి రమేష్, మిట్టపల్లి వెంకటేష్, గొంగడి సైదిరెడ్డి, ఎస్.ఉదయ్ భాస్కర్, బండారు కుశలయ్య, రాయపూడి భవాని, కూనల గోపాలకృష్ణ, కండగట్ల అనిల్, చెరువు కరుణాకర్, గుడిపాటి నవీన్, గుడుగుంట్ల గణేష్, అల్లాని రమేష్, పొలిశెట్టి ధనంజయ, రంగా హరినాథ్, బంటు శ్రీనివాస్, రేపాల అంతయ్య, గుడిపాటి శ్రీనివాస్, లకుమారపు వంశీ, తిరునగరు భార్గవ్, గుండ్రా సాయి, జయుని రాములు, తెడ్ల జవహర్‌బాబు, గుంటూరు శ్రీనివాస్, గోగు మల్లికార్జున్, జయుని రవి, చల్లా నాగేంద్ర, తెడ్ల కిరణ్, విజయనగరం బాబూజీ, చీదల్ల గోపి, వేలేటి రామకృష్ణ, సిరిసిన గండ్ల ఈశ్వరాచారి, కె.మల్లేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.



తెలంగాణ పోలీస్ అకాడమీలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



గండిపేట(క్రైమ్ మిర్రర్): ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో చేపట్టిన ఐదు అభివృద్ధి కార్యక్రమాలను అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ గురువారం ప్రారంభించారు. పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా అతిథులు, సందర్శకుల సౌకర్యార్థం గ్యాలరీపై టీన్ షీట్ పైకప్పు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్ ఎగువన ఉన్న వాలుగా ఉన్న ప్రాంతాన్ని ఆకర్షణీయమైన మొక్కలు, వాటర్ ఫౌంటెన్లతో సుందరమైన ఉద్యానవనంగా అభివృద్ధి చేశారు. పనికిరాని ఇనుము, స్టీల్ వస్తువులను పునర్వినియోగించి డ్రాగన్‌వై?ల ఆకృతిని రూపొందించారు. రంగురంగుల లైటింగ్‌తో దీనికి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. యోగా కార్యక్రమాలు, ఇన్‌సర్వీస్ కోర్సుల ప్రాక్టికల్ శిక్షణకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది సౌకర్యార్థం కొత్తగా టాయిలెట్లను నిర్మించారు. గతంలో నిరుపయోగంగా ఉన్న ప్రాంతాన్ని పచ్చని మొక్కలతో అందమైన ఉద్యానవనంగా అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్ట్ మాట్లాడుతూ ఐఎస్ఐ దృవీకరణలు పొందిన తెలంగాణ పోలీస్ అకాడమీ శిక్షణా ప్రమాణాలతో పాటు పచ్చదనం, పరిశుభ్రత, సుందరీకరణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాబోయే పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాలకు హాజరయ్యే అతిథులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేసిన అకాడమీ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు మురళీధర్, వెంకటేశ్వర్లు, కెఆర్‌కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, టి.భరత్, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, డిఎస్‌పిలు పి.జి.రెడ్డి, ఆదూరి శ్రీనివాసరావు, జగదీష్, డాక్టర్ రమాదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదమ్మ, ఇండోర్, ఔట్ డోర్ అధికారులు పాల్గొన్నారు.

గద్దె రేగడిలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి.. మహిళ అరెస్ట్



రామకృష్ణాపూర్, నవంబర్ 26 (క్రైమ్ మిర్రర్): రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గద్దె రేగడి ప్రాంతంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న ఓ మహిళను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గుడుంబా విక్రయిస్తున్న మహిళను అదుపులోకి తీసుకుని, ఆమె వద్ద ఉన్న అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై జె. శ్రీధర్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా గుడుంబా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

మూసాపేట లేఅవుట్ ఈ-వేలానికి హైకోర్టు బ్రేక్ వేయలేదు

నవంబర్ 27న ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే వేలం నిర్వహణ

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): కూకట్‌పల్లి పరిధిలోని మూసాపేట లేఅవుట్ భూముల ఈ-వేలాన్ని నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఎలాంటి మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేయలేదని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు. దీంతో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే ఈ నెల 27వ తేదీన ఈ-వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మూసాపేట లేఅవుట్‌లోని సర్వే నంబర్లు 121/పి నుంచి 141 వరకు, 146, 147, 155 నుంచి 157 వరకు ఉన్న మొత్తం 3 ఎకరాల 15 గుంటల భూమికి సంబంధించి నిర్వహించనున్న ఈ-వేలాన్ని సవాలు చేస్తూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ట్రక్ అసోసియేషన్‌తో పాటు పలువురు వ్యక్తులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ-వేలాన్ని నిలిపివేస్తూ హైకోర్టు ఎలాంటి మధ్యంతర స్టే ఉత్తర్వులు ఇవ్వలేదని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 27, 2026న జరగాల్సిన మూసాపేట లేఅవుట్ ఈ-వేలం యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రకటించిన వేలం షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదని, సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

యువతకు తెలంగాణ ఉద్యమ చరిత్రను వివరించేందుకు 11 రోజుల పాటు దీక్షా దివస్ కార్యక్రమాలు

నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రత్యేక చర్చలు, సదస్సులు..

బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముకీత్ చందా వెల్లడి



గండిపేటక్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న అప్పటి ఉద్యమ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన చారిత్రాత్మక నిరాహార దీక్షకు 17 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజుల పాటు దీక్షా దివస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముకీత్ చందా తెలిపారు. ముఖ్యంగా నేటి యువత, జెన్ జెడ్ తరానికి తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటాలు, అమరుల త్యాగాలు, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. 2009 నవంబర్ 29న 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారని, అలుగునూరులో అరెస్టు చేసి ఖమ్మం తరలించినప్పటికీ 11 రోజుల పాటు దీక్షను కొనసాగించారని ముకీత్ చందా గుర్తుచేశారు. ఈ పోరాటం నేపథ్యంలోనే డిసెంబర్ 9, 2009న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందని తెలిపారు.నేటి యువతలో చాలామందికి తెలంగాణ ఉద్యమం జరిగిన సమయంలోని పరిస్థితులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న వివక్ష, ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటాల గురించి పూర్తిస్థాయి అవగాహన లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వరుసగా 11 రోజుల పాటు చర్చలు, సెమినార్లు, ప్రత్యేక ప్రెజెంటేషన్లు, అంశాలవారీగా సమావేశాలు నిర్వహించి ఉద్యమ చరిత్రను యువతకు చేరవేయనున్నట్లు చెప్పారు.

11 రోజుల కార్యక్రమాల ముఖ్యాంశాలు...

నవంబర్ 29న తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, ఉమ్మడి రాష్ట్రంలో ఎదురైన రాజకీయ, ఆర్థిక వివక్ష, రాష్ట్ర ఆవిర్భావం అనంతర పరిణామాలపై చర్చిస్తారు. నవంబర్ 30న విద్యారంగం, విద్యార్థుల సమస్యలు, గురుకులాలు, ఉపకార వేతనాలు, విద్యా సంక్షేమ పథకాలపై ప్రత్యేక చర్చ నిర్వహిస్తారు. డిసెంబర్ 1న విద్యుత్ రంగంలో గతంలో ఎదురైన సంక్షోభం, 24 గంటల విద్యుత్ సరఫరా, ప్రస్తుత పరిస్థితులపై సమీక్షిస్తారు. డిసెంబర్ 2న నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య, బాధిత కుటుంబాల ఇబ్బందులు, సురక్షిత తాగునీటి కార్యక్రమాలపై సదస్సు నిర్వహిస్తారు. డిసెంబర్ 3న వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఆక్రమణలు, మైనారిటీ ఆస్తుల భద్రతపై చర్చిస్తారు. డిసెంబర్ 4న ప్రభుత్వ వైద్యరంగం, కేసీఆర్ కిట్స్, బస్తీ దవాఖానాలు, టిమ్స్ ఆసుపత్రులు, వైద్య మౌలిక సదుపాయాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. డిసెంబర్ 5న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, తాగునీరు, సాగునీటి రంగాలపై చర్చిస్తారు. డిసెంబర్ 6న ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర సంక్షేమ పథకాలపై సమీక్ష ఉంటుంది. డిసెంబర్ 7న శాంతిభద్రతలు, పోలీసు వ్యవస్థలో మార్పులు, ప్రజా భద్రత అంశాలను చర్చిస్తారు. డిసెంబర్ 8న రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, రుణమాఫీ, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు.డిసెంబర్ 9న దీక్షా దివస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక నిరాహార దీక్ష, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు దారితీసిన పరిణామాలను గుర్తుచేస్తారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం, ముస్లింల అభివృద్ధి, షాదీముబారక్, రంజాన్ కానుకలు, అధికారిక ఇఫ్తార్ కార్యక్రమాలు, టిఫ్రిస్ గురుకులాలు, ఉపకార వేతనాలు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు.

జెన్ జెడ్ యువతలో చరిత్రపై అవగాహనే లక్ష్యం..

ఈ సందర్భంగా అబ్దుల్ ముకీత్ చందా మాట్లాడుతూ.. దీక్షా దివస్ కార్యక్రమాలు కేవలం వార్షికోత్సవ వేడుకలకే పరిమితం కావని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక ఉన్న పోరాట స్ఫూర్తి, త్యాగాలు, ప్రజల ఆకాంక్షలను భావితరాలకు అందించే ప్రయత్నమని పేర్కొన్నారు. తెలంగాణ ఎందుకు అవసరమైంది? ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఎందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధపడ్డారు? వేలాది మంది యువత ఎందుకు ఉద్యమంలో పాల్గొన్నారు? అనే విషయాలను నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచ సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకుంటున్న జెన్ జెడ్ యువతకు సొంత రాష్ట్ర చరిత్రపై కూడా అవగాహన ఉండాలని అన్నారు. తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు, భూములు, అడవులు, వనరులు, ఆత్మగౌరవ పరిరక్షణలో యువత బాధ్యతను గుర్తుచేయడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని వివరించారు. విద్యార్థులు, యువత, మేధావులు, సామాజికవేత్తలు, మైనారిటీ ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని 17వ దీక్షా దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అబ్దుల్ ముకీత్ చందా పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు రాష్ట్ర భవిష్యత్తుపై చైతన్యం కల్పించే వేదికగా ఈ 11 రోజుల కార్యక్రమాలు నిలవనున్నాయని ఆయన పేర్కొన్నారు.



వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గండిపేటక్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ పొదుపు సంఘంలో తెలుగు ప్రభ రిపోర్టర్ శిరం దాస్ నరేందర్ కుటుంబంలో నిర్వహించిన కుమార్తెల సారీ ఫంక్షన్, కుమారుడి ధోతి ఫంక్షన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. శుభకార్యాలు నిర్వహించుకున్న కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, సీనియర్ నాయకులు సోముల రాము యాదవ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, గంజి రాజు, యాదగిరి భాస్కర్, ప్రవీణ్, కార్తిక్ ముదిరాజ్, రామసామి, మోహన్, సింహాద్రి, సీనియర్ పాత్రికేయులు సూర్యనారాయణ, బాబురావు, రాజేందర్ రెడ్డి, రాము యాదవ్, అంకం గోపాల్,కోట శ్యామ్ కుమార్, ఏర్వ శివ కుమార్, బాలు,రామకృష్ణ,రమేష్,దస్తగిరి,సందీప్, విజయ్,నరసింహ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఘనంగా సంవిధాన్ మహా దివస్ వేడుకలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు..

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకాల పంపిణీ





గండిపేటక్రైమ్ మిర్రర్): సంవిధాన్ మహా దివస్ సందర్భంగా రాజేంద్రనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పులిమామిడి రవీందర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నర్సింలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజేంద్రనగర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ దినోత్సవానికి అధికారిక గుర్తింపు కల్పించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా సంవిధాన్ దివస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేయడంలో భాగంగా విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకాలను అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ, గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి ఓ. బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పి. మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శివశంకర్, కొత్తూరు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సంగెం శివకుమార్, కె. సదనం, కె. క్రాంతి, వేముల మల్లేష్, డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, ఎస్. వెంకటేష్, మాజీ అధ్యక్షులు జి. బాబురావు, వెంకట్ రెడ్డి, గుడిసె యాదయ్య, బి. బాలకృష్ణ, ఈ. వేణుగోపాల్, పి. పెంటయ్య పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘాల రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పంబాల రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సంజీవ, ఎన్. రవీందర్, జ్ఞానేశ్వర్, ప్రసాద్, శ్రీనాథ్, వివిధ దళిత సంఘాల నాయకులు, బీజేపీ కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డీసీఎం ఢీకొని ట్రాక్టర్ డ్రైవర్ మృతి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, నవంబరు 26: డీసీఎం వాహనం ఢీకొనడంతో ట్రాక్టర్ బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామ సమీపంలోని కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారి-167పై గురువారం ఉదయం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై ఉప్పు నగేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలగడపకు చెందిన కుర్ర చిన్న నాగరాజు (42) తన ఐషర్ ట్రాక్టర్ (టీఎస్ 05 ఈఎన్ 2236)కు కల్టివేటర్ అమర్చుకుని ఇంటి నుంచి పొలం పనుల కోసం బయలుదేరాడు. మూసీ బ్రిడ్జి సమీపంలోని తన పొలానికి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన డీసీఎం (టీజీ 38 టీ 0101) వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ ఇంజిన్ రోడ్డుపై బోల్తాపడగా నాగరాజు దాని కింద చిక్కుకున్నాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.డీసీఎం డ్రైవర్ నారాయణపేట జిల్లా ధన్వాడకు చెందిన రంగలి నరేష్‌పై మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

డీఆర్ఓ దశరథ్ కుటుంబాన్ని పరామర్శించిన డెక్కన్ సీజీఎం నాగమల్లేశ్వరరావు



క్రైమ్ మిర్రర్,పాలకీడు : ఇటీవల మృతి చెందిన నల్గొండ జిల్లా డీఆర్ఓ రూపావత్ దశరథ్ నాయక్ కుటుంబాన్ని గురువారం డెక్కన్ సిమెంట్స్ కంపెనీ సీజీఎం నాగమల్లేశ్వరరావు పరామర్శించారు.జాన్ పహాడ్ దర్గా గ్రామ పరిధిలోని కల్మెట్ తండాలో దశరథ్ నాయక్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దశరథ్ నాయక్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన సేవలను స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధు నాయక్ , కుటుంబ సభ్యులు, నవీన్ సాయి ,వంశీకృష్ణ, బాబ్లా హరి నాయక్ ,తరుణ్ నాయక్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్ శ్రీ మేధా కళాశాలలో విద్యార్థినిలకు ఇండోర్ గేమ్స్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సుజాత



గండిపేటక్రైమ్ మిర్రర్): విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలని అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సుజాత అన్నారు. గురువారం కళాశాలలో విద్యార్థినిలకు ఇండోర్ గేమ్స్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్యారమ్స్, చెస్, క్విజ్ తదితర పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు తగిన సమయాన్ని కేటాయించాలన్నారు. ఉత్తమ శిక్షణ తీసుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. కళాశాల తరపున విద్యార్థులను అన్ని రంగాలలో పాల్గొనేలా ప్రొత్సహిస్తున్నామన్నారు. వారికి తగిన సలహాలు, సూచనలు అందిస్తున్న ఉన్నత శిఖరాలను అధిరోహించేలా పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 27-11-2026
9

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

శంషాబాద్ లిటిల్ రోజ్ హైస్కూల్‌లో ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం

గండిపేటక్రైమ్ మిర్రర్: రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు శంషాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్లోని లిటిల్ రోజ్ హైస్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ పి. నాగభూషణం, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ ప్రమోద్ కుమార్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రాణాపాయం ఏర్పడుతుందని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు, కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టులు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం పోలీసుల భయంతో కాకుండా మన ప్రాణాల రక్షణ కోసం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ



బాధ్యతగా వ్యవహరించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.



రాజేంద్రనగర్‌లో ఘనంగా భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ నాయకుల నివాళులు..

రాజ్యాంగ పరిరక్షణకు సమష్టి కృషి చేయాలని పిలుపు

గండిపేటక్రైమ్ మిర్రర్: సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని రాజేంద్రనగర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ చౌరస్తాలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం ప్రాముఖ్యతను నాయకులు ప్రస్తావించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక సూత్రాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కన్యగారి లక్ష్మి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి జె. విజయ్ ఆనంద్ గౌడ్, మండల కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, బీసీ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జె. సదానంద గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్షురాలు మునేశ్వరి పాల్గొన్నారు. అలాగే ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. సలీం, సయ్యద్ కాజా, సీపీఐ నాయకులు, మహిళా సమాఖ్య నాయకులు సీహెచ్. నర్సిరెడ్డి, మౌనిక, జ్యోతి, వాణి, కైలాసమ్మ, శాంతమ్మ, లలిత, సునీత, వందన, అనంతమ్మ, సాబీర్ అలీ భాయ్, జంగయ్య, శ్రీనివాస్, నాగార్జున చారి, గంగారాం, ఖలీల్ భాయ్, వేణు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బుల్కాపూర్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలం బుల్కాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల వికాస్ మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కల్పించేలా భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిర్వేషన్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బి. రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య ఎంతో ముఖ్యమని, చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని పేర్కొన్నారు.సురేందర్ మాట్లాడుతూ, అంబేద్కర్‌ను అనుసరించడం అంటే విద్యతో పాటు రాజకీయ రంగంలోనూ ఎదిగి సమాజ అభివృద్ధికి కృషి చేయడమేనని అన్నారు.బి. నర్సింలు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు.వంశీ మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను, దేశానికి అందించిన రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్. శంకరయ్య, ఎం. రాజు, ఎం. సుదర్శన్, ఎం. ప్రశాంత్, ఎం. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.విద్య, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ మౌలిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మణికొండ జాగీరు ప్రభుత్వ భూమిపై అధికారుల మౌనం ఎందుకు?

సర్వే నంబర్ 42లోని 1,450 గజాల స్థలంపై సమాచార హక్కు దరఖాస్తుకు స్పందన కరువు

ఆర్టీఐ సమాధానం కోసం ఉన్నతాధికారులకు అప్పీల్..

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అందె లక్ష్మణ్ రావు హెచ్చరిక

గండిపేటక్రైమ్ మిర్రర్: మణికొండ జాగీరు పరిధిలోని సర్వే నంబర్ 42లో ఉన్న 1,450 గజాల విలువైన ప్రభుత్వ స్థలానికి సంబంధించిన వివరాలపై సంబంధిత అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన కీలక సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూమికి సంబంధించి నార్సింగి సర్కిల్ మున్సిపల్ అధికారులు, గండిపేట మండల తహసీల్దార్, శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్‌లను ఉద్దేశించి గత ఆగస్టు 11, 2026న సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినట్లు ది సిటీజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ముఖ్యంగా దస్తావేజు నంబర్ 4009/2024, రిట్ పిటిషన్ నంబర్ 25279/2026కు సంబంధించిన పూర్తి వివరాలను కోరినట్లు వెల్లడించారు. అయితే సంబంధిత అధికారులు ఇప్పటివరకు కోరిన సమాచారంపై స్పందించకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ భూమి వివరాలను వెల్లడించడంలో అధికారులకు ఉన్న ఇబ్బందులేమిటని ప్రశ్నించారు. ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమైన తర్వాత ఇటీవల సర్వే నిర్వహించినప్పటికీ, ఆ సర్వేకు సంబంధించిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచకపోవడం మరిన్ని సందేహాలకు కారణమవుతోందని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన వివరాలకు సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అధికారులు



మౌనం వహించడాన్ని ప్రశ్నిస్తూ, ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ), రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్‌లకు అప్పీళ్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. దస్తావేజు నంబర్ 4009/2024, రిట్ పిటిషన్ నంబర్ 25279/2026కు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు ప్రభుత్వ స్థలానికి సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలపై స్పష్టమైన సమాధానం వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోతే సంబంధిత న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాటి పరిరక్షణ బాధ్యత సంబంధిత శాఖలపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సర్వే నంబర్ 42లోని 1,450 గజాల స్థలానికి సంబంధించిన వాస్తవ పరిస్థితి, యాజమాన్య రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, న్యాయస్థానంలో ఉన్న కేసు వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి ప్రజల్లో నెలకొన్న సందేహాలకు తెరదించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రాజ్యాంగమే ప్రాణం - ట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ గర్జన...!

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..!

కె ఎల్ ఆర్ తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న గుడ్ల శ్రీనివాస్ మహారాజ్



హైదరాబాద్ ప్రతినిధి క్రైమ్ మిర్రర్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ట్యాంక్ బండ్ వద్ద ఉన్న భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కె ఎల్ ఆర్ తో కలిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బడంగ్ పేట్ కు చెందిన గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, దేపా భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాయని కొనియాడారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న వారంతా "జై భీమ్, జై భారత్, జై రాజ్యాంగం, జై కాంగ్రెస్" అంటూ నినాదాలు చేశారు.

ఎంజీఐటీలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

గండిపేటక్రైమ్ మిర్రర్: మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాల్లో ఒకటని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రతి పౌరుడు తన ప్రాథమిక విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలు, దేశ సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులందరూ కలిసి భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు. రాజ్యాంగ ఆశయాలను గౌరవిస్తూ దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తదుపరి రాజ్యాంగ ప్రాముఖ్యతపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు కళాశాల ప్రాంగణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 'మన రాజ్యాంగం -- మన స్వాభిమానం' అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. బాల్‌రెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి బర్నబాస్, ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ బి. వేణుగోపాల్ రావు, అధ్యాపకులు డాక్టర్ రవిచందర్, వర్మ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఐటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం.. రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం

విద్యార్థులతో రాజ్యాంగ విలువలపై ప్రతిజ్ఞ.. ప్రజాస్వామ్య స్ఫూర్తి, పౌర బాధ్యతలపై అవగాహన



గండిపేటక్రైమ్ మిర్రర్: రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా గండిపేటలోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ)లో భారత రాజ్యాంగ పీఠిక సామూహిక పఠన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలోని ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్, మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) విభాగం సంయుక్త సహకారంతో నవంబర్ 26న ఎంసీఏ మూడో సెమిస్టర్ తరగతి గదిలో ఈ కార్యక్రమం జరిగింది. భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక సూత్రాలను విద్యార్థులకు తెలియజేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి రాజ్యాంగ పీఠికను పఠించారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ కన్వీనర్ డాక్టర్ జి.ఎన్.ఆర్. ప్రసాద్, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ బి. ఇందిర, క్లబ్ సభ్యులు నంద కిషోర్, ప్రణయ్, గోపి, హిమజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, పౌర బాధ్యతలు, ఎన్నికల ప్రక్రియపై చైతన్యం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) ప్రొఫెసర్ పి.వి.ఆర్. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో రాజ్యాంగ విలువల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు సీబీఐటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. యువత రాజ్యాంగంలోని హక్కులతో పాటు పౌరులుగా తమ బాధ్యతలను కూడా తెలుసుకోవాలని ఆయన సూచించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శుక్రవారం 27-11-2026

మద్దిమడుగులో కాదు... హైదరాబాద్ మహానగరంలోనే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలి!

రాష్ట్ర రాజధానిలో బంజారా ఆత్మగౌరవానికి సముచిత గుర్తింపు కల్పించాలి -- విస్లావత్ రమేష్ నాయక్ డిమాండ్



తెలంగాణ బంజారా సమాజ ఆరాధ్య దైవం, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో కాకుండా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలోనే ఏర్పాటు చేయాలని విస్లావత్ రమేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారా సమాజానికే కాకుండా సమాజానికి సత్యం, ధర్మం, సేవాభావం వంటి గొప్ప విలువలను బోధించిన మహనీయులని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి విగ్రహం రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు కావడం బంజారా సమాజానికి ఎంతో గౌరవప్రదమని అన్నారు. మద్దిమడుగు ప్రాంతంలో విగ్రహం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, హైదరాబాద్ నగరం రాష్ట్ర ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహించే రాజధాని కావడంతో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయాలని కోరారు. ఇంకెన్నాళ్లు బంజారా సమాజం ఆకాంక్షలను పట్టించుకోకుండా ఉంటారు? గిరిజనుల ఆత్మగౌరవానికి రాష్ట్ర రాజధానిలో తగిన గుర్తింపు ఎప్పుడు లభిస్తుంది? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి హైదరాబాద్ నగరంలో ప్రధానమైన, అనువైన స్థలాన్ని కేటాయించి సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బంజారా సమాజ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం ఇచ్చేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని విస్లావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.

విద్యార్థులు రాజ్యాంగ విలువలు పెంపొందించుకోవాలి

పి.ఆర్.టి.యు.పరిగి మండల శాఖ అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్

తెలంగాణ ప్రభుత్వం ప్రతి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం అర్థించడం తగ్గ విషయం.



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: విద్యార్థులు చిన్నప్పటినుంచి రాజ్యాంగ విలువలను పెంపొందించుకోవాలని పి ఆర్ టి యు పరిగి మండల శాఖ అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ తాండ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఆధ్వర్యంలో గురువారం 77వ రాజ్యాంగ దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం ఆశించదగ్గ విషయమని శుభపరిణామమని వారు పేర్కొన్నారు. ఆదేశాలు జరిచెయ్యడం శుభపరిణామం, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిదిలోని ప్రాథమిక పాఠశాల సుల్తాన్ పూర్ తండాలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫ్ ఆధ్వర్యంలో రాజ్యాగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థి దశనుండి రాజ్యాంగం పైన, రాజ్యాంగ విలువలపైన ప్రాథమిక, హక్కులు, ఆర్టికల్స్ తదితర అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలనీ, రాజ్యాంగ అంటే భారత దేశంలోని ప్రతి సమస్యకు పరిష్కరం అని, విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్క ఉద్యోగి ,కార్మిక, కర్షక, యూవకులకు వారి విది నిదనాలు రాజ్యాంగంలో ఉంటుందని, ప్రతి పేద, ధనిక తేడా లేకుండ రాజ్యాంగానికి లోబడి జీవించాలని, ఇట్టి రాజ్యాంగం రాయడానికి రెండు సంవత్సరాల, పదకొండు నెలల పద్దెనిమిది రోజులు సమయం పట్టిందాని, ఇట్టి ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచంలో అన్ని దేశాల రాజ్యాంగాలను చదివి భారత దేశానికి ఒక పెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అందించారని తదితర అంశాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

రైల్వే లైన్ నిర్మాణం పేరుతో ఇష్టారాజ్యమా..!

జాన్ పహాడ్ చెరువులో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

గ్రామ కార్యదర్శికి తెలియకుండా మట్టి తవ్వకాలా ..?

రోడ్లపై దుమ్ముతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు!

వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి

దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్

క్రైమ్ మిర్రర్,పాలకీడు సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలోని చెరువులో మట్టిని రైల్వే లైన్ నిర్మాణం కోసం ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ గ్రామ కార్యదర్శికి సమాచారం లేకుండానే ఈ వ్యవహారం కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోందనీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తిలా పాపం తలా పిరికేడు అన్న చందాన మట్టి తవ్వకాలు సాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ వనరు అయిన చెరువులో మట్టి తవ్వాలంటే సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటిది రైల్వే లైన్ నిర్మాణం పేరుతో ఎవరి అనుమతితో మట్టిని తవ్వుతున్నారు? ఏ ప్రభుత్వ శాఖ అనుమతులు ఇచ్చింది? ఎంత పరిమాణంలో మట్టిని తరలిస్తున్నారు?



అనే విషయాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్లపై దుమ్ముతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు!

మరోవైపు మట్టి టిప్పర్లు గ్రామంలోని రహదారులపై అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో విపరీతమైన దుమ్ము లేస్తోందనీ, దీంతో రోడ్ల వెంట నివసించే ప్రజలు, చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము కారణంగా ప్రజల ఆరోగ్యానికి కూడా ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో సంబంధిత జిల్లా అధికారులు, ఇరిగేషన్ శాఖ, మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి జాన్ పహాడ్ చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. జాన్ పహాడ్ చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలపై తక్షణమే విచారణ చేపట్టాలి. రైల్వే లైన్ నిర్మాణం కోసం మట్టి తవ్వడానికి ఇచ్చిన అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలి. అనుమతులు లేకుండా మట్టి తవ్వుతున్నట్లు తేలితే తక్షణమే తవ్వకాలను నిలిపివేయాలని గ్రామస్తుల నుండి డిమాండ్స్ గట్టిగా వినిపిస్తున్నాయి.

వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి... దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్



రైల్వే లైన్ నిర్మాణం పేరుతో ఇష్టారాజ్యంగా చెరువు మట్టిని లూటీ చేయడం సరికాదని, గ్రామ కార్యదర్శికి సమాచారం లేకుండా ఈ పనులు ఎలా జరుగుతున్నాయో విచారించాలనీ, మట్టి టిప్పర్ల రాకపోకల వల్ల రోడ్లపై ఏర్పడుతున్న దుమ్మును నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలనీ, చెరువు ప్రభుత్వ ఆస్తి కాబట్టి దాని సహజ స్వరూపం, నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతినకుండా కాపాడాలనీ వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టిని వినియోగించాలి దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్ చేశారు.

వినాయక్‌నగర్‌లో అర్ధంతరంగా రోడ్ల నిర్మాణ పనులు

సగం రోడ్లు వేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్..నాలుగు రోజులైనా మిగిలిన పనులపై పట్టించుకోని వైనం

ఫోన్లు చేసినా స్పందించని కాంట్రాక్టర్..సగం వేసిన రోడ్డుకైనా క్యూరింగ్ చేసే నాధుడే కరువు

గండిపేట్,(క్రైమ్ మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని వినాయక్‌నగర్ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు స్థానికుల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. కాలనీలో రహదారుల అభివృద్ధి జరుగుతుందని సంతోషించిన ప్రజలకు కాంట్రాక్టర్ వ్యవహారశైలి నిరాశ కలిగిస్తోంది. నాలుగు రోజుల క్రితం రోడ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సగం రోడ్లు మాత్రమే వేసి మిగిలిన పనులను అలాగే వదిలేసినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కాలనీలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే రోడ్లు నిర్మించి, మిగతా ప్రాంతాల్లో పనులు పూర్తి చేయకపోవడంతో రహదారుల పరిస్థితి అసంపూర్తిగా మారిందని చెబుతున్నారు. ఒకే కాలనీలో కొంతభాగంలో రోడ్లు వేసి, మరికొంతభాగాన్ని వదిలేయడం వెనుక కారణమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఫోన్లు చేసినా పలకని కాంట్రాక్టర్..

రోడ్ల నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో తెలుసుకునేందుకు కాలనీవాసులు కాంట్రాక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అయితే పలుమార్లు ఫోన్లు చేసినప్పటికీ ఆయన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు మధ్యలో నిలిచిపోవడంతో తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. పనులు ప్రారంభించిన సమయంలో చూపిన చొరవ, మిగిలిన పనులు పూర్తి చేసే విషయంలో కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాకపోతే వాటి వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.



సగం వేసిన రోడ్డుకైనా క్యూరింగ్ చేసే నాధుడే కరువు..!

రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేయకపోవడమే కాకుండా, ఇప్పటికే వేసిన రోడ్డుకు క్యూరింగ్ చేసే బాధ్యతను కూడా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సగం వేసిన రోడ్డుకైనా సరైన క్యూరింగ్ చేయించే నాధుడు కరువయ్యాడని విమర్శిస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో పనులు పూర్తిచేయడంతో పాటు నిర్మించిన రోడ్డుకు అవసరమైన క్యూరింగ్ ప్రక్రియను కూడా సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిపివేయడం, వేసిన రోడ్డును పట్టించుకోకపోవడం వల్ల పనుల నాణ్యతపై కూడా సందేహాలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.

అభివృద్ధి పనుల్లో పర్యవేక్షణ ఏదీ..?

కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినప్పుడు సంబంధిత అధికారులు వాటి పురోగతిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కాంట్రాక్టర్ పనులను మధ్యలో వదిలేసినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరుతున్నారు. పనుల పరిధి ఎంత? ఎన్ని రోడ్లు నిర్మించాల్సి ఉంది? ప్రస్తుతం ఎంతమేర పనులు పూర్తయ్యాయి? మిగిలిన పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో చేపట్టే పనుల్లో నాణ్యతతో పాటు పూర్తిస్థాయి నిర్మాణం కూడా ముఖ్యమని పేర్కొంటున్నారు.



మిగిలిన రోడ్ల పనులు ఎప్పటికి పూర్తవుతాయి..?

రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించి నాలుగు రోజులు గడుస్తున్నా మిగిలిన పనులపై స్పష్టత లేకపోవడం కాలనీవాసుల్లో ఆందోళనకు కారణమవుతోంది. కాంట్రాక్టర్ స్పందించకపోవడంతో సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. వినాయక్‌నగర్‌లో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అర్ధంతరంగా నిలిచిపోయిన పనులను పూర్తిచేయించడంతో పాటు ఇప్పటికే వేసిన రోడ్డుకు నిబంధనల ప్రకారం క్యూరింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీవాసుల సమస్యను అధికారులు పట్టించుకుని కాంట్రాక్టర్‌కు తగిన ఆదేశాలు జారీ చేస్తారా? లేక ప్రజలు మరికొంతకాలం అసంపూర్తి రోడ్లతో ఇబ్బందులు పడాల్సిందేనా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ కార్యదర్శి గుండుమల్ల నర్సింలు



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దళిత యువశక్తి యువజన సంఘం మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ప్రధాన కార్యదర్శి గుండుమల నర్సింలు సూచించారు. వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో గురువారం భారత రాజ్యాంగం 77వ దినోత్సవాన్ని నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బ్లాక్ బి, మండల అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సిములు మాట్లాడుతూ, రాజ్యాంగం యొక్క విలువలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దలు, అన్ని యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్రీ నాగని వెంకట్ రాములు, దళిత యువ శక్తి యువజన సంఘం మండల ఉపాధ్యక్షులు వై.రాములు, సలహాదారులు కనకం బచ్చయ్య, గాంగ్య నాయక్ గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య, రాంపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య, నవతెలంగాణ న్యూస్ రిపోర్టర్ చెందు, రవి కుమార్, దండు వెంకట్, మోత్కూర్ వెంకటేష్, లాలు నాయక్, భాస్కర్, శివాని భీమయ్య, జూనీ, దొమ్మ వెంకట్, కొదురుటి బాను, నాగని మురళి, తదితరులు పాల్గొన్నారు.

సింగారంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

క్రైమ్ మిర్రర్ పాలకీడు : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసిఒడ్డు సింగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం ప్రతి పౌరుడికి మార్గదర్శకమని, అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉమ బాబు, కార్యదర్శి పద్మజ, వార్డు సభ్యులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పోతుగంటి మధు, అంగన్వాడీ టీచర్ సుజాత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.